15 . 2. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 251 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH


తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## విచారించండి

- ఫార్ములా ఈ రేస్ లో కీలక పరిణామం..
- ప్రాసిక్యూషన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- అర్విందో కుమార్‌ను విచారణకు పిలుపు








# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

- హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్
- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష
- ఆయారామ్ గయారామ్ ల హడావిడి
- సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి14 వెలుతురు:** ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో



మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం.

గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు.

## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సిఎం రేవంత్
- గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు
- భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన
- మేయర్ సిపిఐకి, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్‌కు
- సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడ్డి భేటీలో నిర్ణయం

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

- ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!
- అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు):** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృత్రిమ విజయాన్ని సాధించిందని, నైతిక విజయం బీజేపీదే

**నిర్మల్ వెలుతురు ఫిబ్రవరి 14 వెలుతురు:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృత్రిమ విజయాన్ని సాధించిందని, నైతిక విజయం బీజేపీదేనని బిజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన నిర్మల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 1 సీటు తో



ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 13 సీట్లు కైవసం చేసుకుందన్నారు.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి14 వెలుతురు:** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్



## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు

ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ

కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు):** అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి

## మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోం

ఇది తమకు వచ్చిన గొప్ప అవకాశం


ఎవరైనా మాకు మద్దతు ఇస్తే స్వాగతిస్తాం

కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి మద్దతు తెలిపారు

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

## అర్వింద్ కుమార్ ను విచారణకు పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఫోన్ ట్యాపింగ్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ రేసింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే దీనిలో కేటీఆర్ ను పలు మార్లు అధికారులు విచారించారు. తాజాగా.. ఈ కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను విచారించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫార్ముల్ ఈ రేసింగ్ లో భారీగా డబ్బులు అడ్డగోలుగా చేతులు మారాయని అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారణకు గతంలోనే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతిని ఇచ్చారు. తాజాగా సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇచ్చింది. దీంతో ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సమాయత్తం అవుతుంది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 , ఏ5గా ఎఫ్ఈవో ప్రతినిధులు ఉన్నారని తుది నివేదికలో స్పష్టం చేసింది. క్విడ్ ప్రొ కో జరిగిందని అధికారులు ఆరోపణలు చేశారు. ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే బీఆర్ఎస్ కు ఈ బాండ్లు చెల్లించారని ఏసీబీ ఆరోపించింది. కేటీఆర్ సైతం ఇప్పటికే ఫార్ములా ఈ అనే అంశాన్ని ప్రభుత్వం తెర మీదికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు పిలిచి వాళ్లు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం మరోసారి వేధింపులలో భాగంగా పిలవబోతున్నారన్న సమాచారం ఉందన్నారు. ఎన్ని సార్లు పిలిచినా భయపడేది లేదని, సత్యమే చెప్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృత్రిమ విజయాన్ని సాధించిందని, నైతిక విజయం బీజేపీదే

రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మూడు పార్టీలు ఒక్కటై మేక పోతూ గాంభీర్యం ప్రదర్శించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేసి 27 వేల ఓట్లు సాధిస్తే,కేవలం బిజెపి 20 వేల 335 ఓట్లు సాధించిందన్నారు. మైనార్టీ ఓటు బ్యాంకుతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, శనిగరపు చిన్నయ్య, నారాయణ రెడ్డి, కూన శివకుమార్, సాధాం అరవింద్, తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.గత వారం భారత్?-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్? పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

## మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోం

ప్రెసిడెంట్ కేటీఆర్ సీపీఐకి బేషరతుగా మద్దతు ప్రకటించడం రాజకీయంగా సంచలనంగా మారింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ అత్యధిక స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో, తాము మద్దతు ఇస్తామని కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి తెలిపారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. మీరు గెలిచారు కాబట్టి మీకు మద్దతు ఇస్తాం అని కేటీఆర్ చెప్పినట్లు ఆయన ధృవీకరించారు. కూనంనేని మాట్లాడుతూ.. మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమన్నారు. ఇది తమకు వచ్చిన గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఎవరైనా మద్దతు ఇస్తే స్వాగతిస్తామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పాటు పలువురు ఇండిపెండెంట్లు కూడా మద్దతు ఇస్తామని ముందుకు వచ్చినట్లు తెలిపారు. అయితే పొత్తుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై మరో రెండు రోజుల్లో పార్టీ అంతర్గత సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని కూనంనేని తెలిపారు.

## శ్రీనివాస మంగాపురంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి,ఫిబ్రవరి14( వెలుతురు):**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏడోరోజు శనివారం వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి తిరువీధుల్లో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచు కుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ

### మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది.

మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8 డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీనిపై ఆ 8మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారం అవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్?డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి నెలకొందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. "2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ.5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# పార్టీ నేతలతో లోకేశ్ విందు సమావేశం

**- విజయవాడ, గుంటూరు నేతలతో భేటీ**

**- ఆత్మీయంగా పలకరింపులు..**

**అమరావతి,ఫిబ్రవరి14 వెలుతురు:**

రాజకీయ వ్యూహాలు, అసెంబ్లీ బడ్జెట చర్చల బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. మంత్రి నారా లోకేష్ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని.. ఆయన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వనభోజనాల తరహాలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. రాజకీయ చర్చలకు తావులేకుండా, కేవలం కుటుంబ విషయాలు, పిల్లల చదువులు, వారికి గల క్రీడాభిలాషపై మాట్లాడుకున్నారు. సమావేశానికి వచ్చిన చిన్నపిల్లలతో లోకేష్ సరదాగా కబుర్లు చెబుతూ గడిపారు. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం కాదు..పిల్లలు క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి' అని లోకేష్ ఈ సందర్భంగా సూచించారు. తన నియోజకవర్గమైన



మంగళగిరిలోని చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు లోకేష్ ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసి తన నియోజకవర్గ బ్రాండింగ్‌ను చాటుకున్నారు. కేవలం విందుకే పరిమితం కాకుండా.. బాధ్యతాయుతమైన నాయకుడిగా లోకేష్ మరో అడుగు వేశారు. గతంలో ఆయా నియోజకవర్గాల నాయకులు తనకు ఇచ్చిన వినతులపై తాజా పరిస్థితి ఏంటి? పనులు ఏ దశలో ఉన్నాయి? అనే అంశాలతో కూడిన స్టేటస్ రిపోర్టులను స్వయంగా ఆయా నాయకులకు అందజేశారు. ఈ విందులో గుంటూరు ఎంపీ / కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ),ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు),బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్),నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్),ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని),తంగిరాల సౌమ్య (నందిగామ),శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట),వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం),కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు) బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్),గద్దె రామమోహన రావు (విజయవాడ ఈస్ట్) ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వీరిలో ఉన్నారు.

## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

**- రంగస్థలం నిర్వహించారంటూ కేంద్రమంత్రి విమర్శలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 వెలుతురు:**

లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను'



అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్దాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# తెలుగు ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**
పవిత్రమైన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, జాగరణలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు పరమశివుని ఆరాధించే ఈ రోజు మనలోని చెడు ఆలోచనలను తొలగించి, సత్సంకల్పాలతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుందని అన్నారు. భోళా శంకరుడు సమానత్వానికి, సహనానికి ప్రతిరూపమని, సమాజంలో ఐక్యతను బలోపేతం చేసే విలువలను మనం ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రస్తుత కాలంలో మనుషుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం మరింత అవసరమని, శివరాత్రి సందేశం అదే అని మహేష్ కుమార్ గౌడ్ గారు పేర్కొన్నారు. యువత సనాతన సంప్రదాయాలను గౌరవిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ మహా శివరాత్రి సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, భక్తుల కోరికలు నెరవేరాలని కోరుతూ మరోసారి తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# 16న ఏపీకి బిలేట్స్

**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 14:**



ఈనెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఏపీలో పర్యటించనున్నారు. ఈనెల 18న వస్తారని భావించారు, అయితే రెండు రోజులు ముందుగానే రాష్ట్రానికి వస్తున్నారు. బిలేట్స్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులతో సమావేశం అవుతారు. పలు కీలక అంశాలపై సమీక్ష ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఏఐ టెక్నాలజీని అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో బిలేట్స్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఒప్పందం చేసుకోనుంది.

# సీఎం కుర్చీపై కన్నేసిన మునుగోడు ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 14:**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన భవిష్యత్తు రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు త్వరలోనే మంత్రి పదవి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూనే, ఒకవేళ మంత్రిని కాకపోతే ఏకంగా ముఖ్యమంత్రిని అవుతానని సంచలన వ్యాఖ్యలు చేశారు. "మునుగోడు నియోజకవర్గాన్ని మీరు చూసుకోండి, తెలంగాణను నేను చూసుకుంటా" అని అనుచరులకు పిలుపునిచ్చారు. తనకు అడుక్కోవడం తెలియదని, ఇచ్చిన మాట ప్రకారం మర్యాదగా పదవి ఇవ్వాలని, లేదంటే లాక్కునే పరిస్థితి తీసుకురావద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# AI నేర్చుకోకుంటే ఇంటికే

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**



భారత ఐటీ రంగంలో AI పెను మార్పులు తెస్తోంది. ఆటోమేషన్ వల్ల ఈ ఏడాది 10 వేల మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని పలు నివేదికలు అంచనా వేశాయి. కంపెనీలు ఏఐ నైపుణ్యమున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నాయని పేర్కొన్నాయి. సంప్రదాయ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నా.. జీసీసీల ద్వారా కొత్త నియామకాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపాయి. ఐటీలో నిలదొక్కుకోవాలంటే కొత్త టెక్నాలజీలు నేర్చుకోవడం తప్పనిసరని స్పష్టం చేశాయి.

# నిజామాబాద్ లో కాంగ్రెస్ విజయం ప్రజా విశ్వాసానికి నిదర్శనం

## పీసీసీ చీఫ్ వ్యూహం రేవంత్ మార్క్ పాలన ప్రభావం స్పష్టం

## డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**
నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. ఈ ఫలితాలు కేవలం ఓట్ల లెక్కలు కాదు రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ధోరణికి, ప్రజలు కోరుకుంటున్న పారదర్శక పాలనకు స్పష్టమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. మంగళవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కేడర్‌ను సమన్వయం చేసి, బూత్ స్థాయి నుంచి నగర స్థాయి వరకూ సమగ్ర వ్యూహంతో ఎన్నికలను ముందుండి నడిపించిన పీసీసీ చీఫ్ నాయకత్వం ఫలితంగా ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. ప్రతి వార్డులో సూక్ష్మస్థాయి ప్రణాళికలు అమలు చేయడం, బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, కేడర్ యాక్టివేషన్, సమన్వయ సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలు పార్టీకి బలాన్ని చేకూర్చాయని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలన, సంక్షేమంఅభివృద్ధి సమతుల్య



దృష్టి ప్రజల మనసులను గెలుచుకుంది. రేవంత్ మార్క్ సర్కార్ తీసుకొచ్చిన మార్పు నేలస్థాయిలో కనిపిస్తోంది. అదే విశ్వాసం మున్సిపల్ ఫలితాల్లో ప్రతిఫలించింది," అని డా. రేఖ పేర్కొన్నారు. యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల మద్దతు కాంగ్రెస్ వైపు స్పష్టంగా మళ్లిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటు, అభివృద్ధి కార్యక్రమాల వేగం ఓటర్లలో నమ్మకాన్ని పెంచాయని పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీలు చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, అభివృద్ధి అజెండా, స్థిరమైన నాయకత్వం, సమగ్ర దృష్టికోణమే కాంగ్రెస్ విజయానికి కారణమని ఆమె స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ సింహాసనం అధిరోహించడం యాదృచ్ఛికం కాదని, ఇది ప్రజా సంకల్పానికి ప్రతీక అని అన్నారు. మున్సిపల్ ఫలితాలు రాబోయే ఎన్నికలకు బలమైన పునాది వేస్తాయని, పార్టీ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, నిజామాబాద్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత, అని డా. రేఖ బోయలపల్లి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ తో సంసారం చేస్తూ... బీఆర్ఎస్ కు కన్ను కొడుతున్న పార్టీ ఎంఐఎం



- కాంగ్రెస్, బీఆర్ఎస్ అక్రమ సంబంధానికి అనుసంధాన కర్త ఎంఐఎం
- మోదీ ఆశీస్సులు, పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుంది
- అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు
- ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కరీంనగర్ లో బీజేపీ గెలిచింది
- ఇండిపెండెంట్లు కూడా బీజేపీలో చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటింది
- కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిస్తే కూడా 26 సీట్లకే పరిమితమయ్యాయి
- అయినా బీజేపీకి మేయర్ పదవి రానీయ్యకూడదని ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయి
- కరీంనగర్ వేదికగా ఈ మూడు పార్టీల బండారం బయటపడబోతోంది
- ఈ మూడు పార్టీల దిగజారుడు రాజకీయాలను జనం అసహ్యించుకుంటున్నాయి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు బహిరంగంగా ఒక్కటై మాట్లాడుకుంటున్నారు
- సీఎం ఫోన్ చేసి కోరారు... బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతిద్దామని స్థానిక ఎమ్మెల్యే తన పార్టీ కార్పొరేటర్లకు చెబుతున్నారు
- తమకే మేయర్ పదవి కావాలని ఎంఐఎం కోరుతోంది
- నేనడుగుతున్నా...మీకున్న సంఖ్య ఎంత? మీరు ఎట్లా మేయర్ అవుతారు?
- బీజేపీ కార్పొరేటర్లను కూడా ప్రలోభపెట్టాలని చూస్తున్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రలోభాలను బీజేపీ కార్పొరేటర్లు ఛీత్కరిస్తున్నారు
- కరీంనగర్ లో కలిసి ఉండాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు తీసుకున్న నిర్ణయం... ఆ పార్టీల రాష్ట్ర నాయకత్వాల నిర్ణయమా? స్థానిక నేతల అభిప్రాయమా? స్పష్టం చేయాలి
- ఈ అండర్ స్టాండింగ్ కారణంగానే ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఈ ఫార్ములా రేసు, కాళేశ్వరం కేసుల్లో ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయడం లేదా?
- కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం జరిగింది
- ఇది గమనించే ప్రజలు బీజేపీని ఆశీర్వదించారు
- గెలిచిన ఇండిపెండెంట్లు సైతం మంచి ఆలోచనతో బీజేపీలో చేరుతున్నారు
- అయినా కుట్రలు, కుతంత్రాలు చేసి మేయర్ పదవి బీజేపీకి దక్కకుండా చేయాలనుకుంటున్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లను హెచ్చరిస్తున్నా... బిడ్డా... ప్రజా తీర్పుకు భిన్నంగా కుట్రలు చేస్తే కరీంనగర్ నుండే మీ అంతు చూస్తా
- బీజేపీ శక్తి ఏందో... కరీంనగర్ ప్రజల దమ్మేందో చూపిస్తాం
- ఒక్కొక్కరిని రోడ్లపై ఉరికిస్తాం...
- ప్రజాతీర్పును కాలరాస్తే... కరీంనగర్ లో ఒక్క కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతను తిరగనీయను
- కరీంనగర్ వేదికగానే కాంగ్రెస్ హామీల సంగతి చూస్తాం
- మహిళలకు ఇస్తానన్న రూ.2500లు ఎందుకు ఇవ్వడంతోనే లక్షలాది మంది మహిళలను రోడ్లపైకి తీసుకొచ్చి నిలదీస్తా...
- రూ.4 వేల పెన్షన్ ఎందుకిస్తలేరో... వృద్దులందరినీ రోడ్లపైకి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని నిలదీయిస్తా
- రిటైర్డ్ బెన్ ఫిట్స్, డీఏలు, ఈపీఎఫ్ పైసలు రాక రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ రోడ్డుపైకి ఎక్కిస్తా...
- లక్షలాది మంది రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులందరినీ రోడ్లపైకి తీసుకొస్తా
- బీజేపీ సత్తా ఏందో, కరీంనగర్ ప్రజల దమ్మును చూపి కాంగ్రెస్‌కు సెగ తగిలిస్తా
- మేం రాత్రింబవళ్లు కష్టపడి మోదీ చేసిన అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి వెళ్లి గెలిచాం
- అయినా మీరు ప్రజాతీర్పును కాలరాస్తే... మా దమ్మేందో చూపిస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసినా 26 సీట్లు దాటలేదు...మేయర్ సీటు కోరడానికి సిగ్గు లేదా?
- మైండ్ లేనోళ్లు ఆడే మైండ్ గేమ్ ను చూసి జనం అసహ్యించుకుంటున్నరు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలారా.... కరీంనగర్ లో కాంగ్రెస్ కు బీఆర్ఎస్ సపోర్ట్ చేస్తుంది... దీనికి మీరు సమ్మతమేనా?
- ప్రజాతీర్పును శిరసావహించకుండా మేయర్ పదవి కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ దిగజారి రాజకీయాలు చేస్తారా?
- గత ఎన్నికలకు ముందు చాలా జిల్లాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు క్యాడరే లేదు... ఎట్లా అధికారంలోకి వచ్చారు? బీజేపీ కూడా రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకోబోతోంది
- బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకు పట్టలేదు
- బండి సంజయ్ ఎవరికీ భయపడరు
- కరీంనగర్ లో నన్ను ఓడించడానికి రేవంత్ రెడ్డి, బడే భాయ్ ఒవైసీ, చోటా భాయ్ అక్బరుద్దీన్ పాగా వేసినా ఏమీ చేయలేకపోయారు
- బీజేపీ అభ్యర్థులు కట్టర్, కమిట్ మెంట్ తో ఉంటారు... ఇతర పార్టీల్లోకి వెళ్లరు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పాలనే కసితో ఉన్నారు
- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటింగ్ శాతం పెరిగింది
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏందో చూస్తారు
- భాగ్యనగర్ ను మూడు ముక్కలు చేసి ఒకటి ఎంఐఎంకు రాసివ్వాలనుకుంటున్నరు
- భాగ్యనగర్ సీఎం సొంత ఆస్తి కాదు...
- కరీంనగర్ కు నేనేం చేశానో, మోదీ ప్రభుత్వం ఏం చేసిందో బుక్ లెట్ తో సహా ప్రింట్ చేసి ఇంటింటికీ పంపించినం...ఎవరో ఏదో కూస్తే దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదు
- కరీంనగర్ స్మార్ట్ సిటీ, ఇతర కేంద్ర నిధుల ద్వారా మొత్తం రూ.1400 కోట్లు వచ్చాయి
- బీజేపీలో అందరూ కష్టపడి పనిచేశారు... కొన్నిసార్లు ఫలితాలు రాకపోవచ్చు...
- అంత మాత్రాన ఇతరులు కష్టపడలేదని చెప్పడం సరికాదు...
- దేశంలో రెండే ఎంపీ సీట్లు ఉంటే... కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చాం
- 2028లో తప్పనిసరిగా అధికారంలోకి వచ్చి తీరుతాం
- జీవం లేని పార్టీ ఎంఐఎం... ఇయాళ పునరుజ్జీవ ఉత్సవాలు జరుపుకోవడం హాస్యాస్పదం
- రజాకార్లు పాకిస్తాన్ వెళుతూ ఎంఐఎం పార్టీని ఇక్కడ వదిలేసి వెళ్లారు
- పునరుజ్జీవం అంటే రజకార్ల పాలనను తీసుకొస్తారా?
- తెలంగాణ ఆడబిడ్డలను బట్టలిప్పి బతుకమ్మ ఆడించాలనుకుంటున్నారా?
- మజ్లిస్ పార్టీని ముస్లిం మహిళలే అసహ్యించుకుంటున్నారు
- ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలంతా మోదీకి మద్దతిస్తున్నారు
- మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం మహిళలు బహిరంగంగానే కమలం పువ్వు పట్టుకుని బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, లీగల్ సెల్ నాయకులు ఆంటోనీ రెడ్డి, అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**

# సంపాదకీయం..

# తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు



చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

## అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

**- కొనసాగుతున్న గాలింపు చర్యలు**



**బెంగళూరు,ఫిబ్రవరి14( వెలుతురు):**
అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు.సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

**- ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది**

**ద్రాక్షారామం,ఫిబ్రవరి14( వెలుతురు):**
శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి.



ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.దఅనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

## ప్రదోష కాలమే పరమశివుడికి ప్రీతికరం

**- ఆ సమయంలోనే పూజలు చేస్తే మంచిది**



**వేములవాడ,ఫిబ్రవరి14( వెలుతురు):**
తిథులలో త్రయోదశి, చతుర్దశి చాలా ప్రత్యేకమైనవి. శివరాత్రికి సంబంధించినంత వరకు 'ప్రదోష' కాలం చాలా ముఖ్యం. అంటే రాత్రి కాలం అని అర్థం. రాత్రి వేళ ప్రదోషంతో ప్రారంభమవుతుంది. అంటే... సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య సమయం అన్నమాట. ఈ సమయంలో పరమేశ్వరుడిని పూజించినా, శివ పంచాక్షరీ ధ్యానం చేసినా మానసిక ప్రశాంతత లభిస్తుంది. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక, త్రయోదశికి మన్మథుడు, చతుర్దశికి కలి పురుషుడు అధిపతులు. వీరిరువురినీ నియంత్రించే శక్తి ఒక్క పరమేశ్వరుడికే ఉంది. అలాగే బుధ, గురువారాలు బుద్ధికీ, మాటకీ సంకేతం గనక... రోజూ కాకపోయినా ఈ రోజుల్లో, ఆ తిథుల్లో ప్రదోషకాలంలో శివారాధన చేయాలని చెబుతారు. 'ఓం నమః శివాయ' అని స్మరిస్తే చాలు కరిగిపోతాడు పరమశివుడు. భక్తితో ఓ సుమం సమర్పించినా సంతుష్టుడవుతారు. ఇక స్వామికెంతో ప్రీతి కరమైన ప్రదోష కాలంలో పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. ప్రదోషమంటే పాప నిర్మూలన. తెలిసీ తెలీక చేసే పాపకర్మల వల్ల ప్రతిబంధకాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. దాంతో పురోభివృద్ధికి ఉన్న అవకాశాలు పరిమితమౌతాయి. ఆ పాపకర్మలు నిర్జీవం కావాలంటే, దానికి తగ్గ పుణ్యకర్మలు చేయాలి. పరమశివుడు ప్రమథ గణాలతో కొలువయ్యుండే ప్రదోషకాలంలో శివుని స్మరిస్తే మన పాప కర్మల ఫలాన్ని తాను స్వీకరించి కష్టాలను తొలగిస్తాడనేది భక్తుల నమ్మకం. అందుకే ఉపవాసంత తరావత ప్రదోష కాలంలో అభిషేకాలు చేయాలి.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

**- హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం**
**- భూ వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి**

**రంగారెడ్డి,ఫిబ్రవరి14( వెలుతురు):**
మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల




భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు. చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

## శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**- పుష్పపల్లకిపై దర్శనమిచ్చిన మల్లికార్జునుడు**

**శ్రీశైలం,ఫిబ్రవరి14( వెలుతురు):**
శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేదపండితులు ఆలయ చైర్మన్, సభ్యులు,ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైలం పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవానికి తరలుతుండగా... ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలతో పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం ఎదుట పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను



కనువిందు చేశారు గంగాధర మండపం దగ్గర పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది..

# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బీసీలు పనికిరారా

**- బీసీ లేమో కార్పొరేటర్లు అగ్రకులాలేమో మేయర్లా**

**- ఇదెక్కడి న్యాయం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**- నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బీసీని ప్రకటించాల్సిందే**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లుగా బీసీలు ఉంటారు గానీ కార్పొరేషన్ మేయర్ గా బీసీలు పనికిరారా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రశ్నించారు. ఓట్లేమో బీసీలవి ఉన్నత పదవులు ఏమో అగ్రకులాల వారివా అని లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లాలో కేవలం రెడ్డి సామాజికం వర్గానికి చెందిన వారికే అన్ని పదవులు ఇస్తున్నారని ఇదెక్కడి సామాజిక న్యాయమని అన్నారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారు గాని ఉన్నత పదవులు ఇవ్వడానికి మాత్రం మీకు మనసోప్పడం లేదని అన్నారు. బీసీలపై ఇంత వివక్షత ఎందుకని అన్నారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు నల్గొండ మేయర్ గా ప్రకటించాల్సిందేనని అన్నారు. లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు

## హిందూ బంధువులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** మహా శివరాత్రి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని మహాశివరాత్రి పండుగ సందర్భంగా మీ జీవితంలో కొత్త వెలుగులు నిండాలని ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాబిల లింగం గౌడ్, మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ ప్రత్యేక రోజున భక్తులు శివుని ఆరాధిస్తూ పూజలు, ఉపవాసాలు, జాగరణలు చేస్తారు. పౌరాణిక కథనాల ప్రకారం,శివుడు లింగరూపంలో ఆవిర్భవించిన రోజుగా మహా శివరాత్రిని భావిస్తారు. ఇదే రోజున శివపార్వతుల వివాహం కూడా జరిగినట్లు నమ్మకం.

## కుషాయిగుడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 నిరాధార ద్విచక్ర వాహనాలు

**కుషాయిగుడ ఫిబ్రవరి 14 వెలుతురు:**

కుషాయిగుడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరాధారంగా ఉన్న ఇరవై రెండు (22) ద్విచక్ర వాహనాలు స్టేషన్ ప్రాంగణంలో నిల్వ ఉన్నట్లు కుషాయిగుడ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్.ఆర్.ఎల్. రాజు తెలిపారు.

వాహనాల వివరాలు:

AP10BE6718, AP09CN7724, AP29H4396, TS08ER4775, TS06ER4320, TS15EU7006, AP29G3566, TS11EK3288, AP10AJ7773, TS08DPTR2503, AP29D4073, AP28AV7969, AP28CB6105, TS09EN4154, AP15BB2257, AP29M3871, TS08GL5685, AP10AB4615, TS04EM2421, TS08WTR1301, AP10AE7985, AP10VDTR1506.

ఈ వాహనాలు మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), నంబర్ ప్లేట్ నిబంధనల ఉల్లంఘనలు, చార్జ్ షీట్ కేసులు మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కేసులలో పట్టుబడినవని తెలిపారు.పై పేర్కొన్న వాహనాల యజమానులు తమ వాహనాల అసలు పత్రాలతో మూడు రోజుల లోపల కుషాయిగుడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను సంప్రదించి వాహనాలను విడుదల చేసుకోవాలని సూచించారు.గడువు లోపు వాహనాలను క్లెయిం చేయకపోతే, చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకోబడతాయని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తాం...

**- గ్రేటర్ హైదరాబాద్ రిగ్ ఓనర్స్ అసోసియేషన్**



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:**

తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని గ్రేటర్ హైదరాబాద్ రిగ్ ఓనర్స్ అసోసియేషన్ వారు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రిగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె జరుగుతుందని వారు స్పష్టం చేశారు. బోర్లు వేస్తున్న సమయంలో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఎంతోమంది నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా స్పేర్ పార్ట్స్ రేట్లు గాని, పైపులు, బిట్స్, హామర్స్, డీజిల్, ఆయిల్, లేబర్ ధరలు పెరగడం వల్ల నిరవధిక సమ్మె జరుగుతున్నట్లు తెలియజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రిగ్స్ మొత్తము ఆరున్నర నాలుగున్నర రోబోలను మొత్తం నిలిపివేసినట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని వినియోగదారులు, కంపెనీవారు గ్రహించి తమకు సహకారం అందించాలని మనవి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముసుకు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి నర్సిరెడ్డి, కోశాధికారి మోహన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సభ్యులు డి నరసింహ ముదిరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, కమలాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, రాము, శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, సిద్ధిరామిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు,

# రిజర్వేషన్లలో మోసం చేసిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల ఘన విజయం




**బషీర్ బాగ్ వెలుతురు 14 ఫిబ్రవరి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, “బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు” అని మండిపడ్డారు. తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం” అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం” అని గుజ్జ సత్యం హెచ్చరించారు. రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం” అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు” అని అన్నారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, “బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి” అన్నారు. “బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ “బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది” అని హెచ్చరించారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ “ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు” అని అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీత కార్మికుల నిరాహార దీక్ష

**- వేలాదిగా తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ పిలుపు**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ పిలుపునిచ్చారు. శనివారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు.850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి కి మరియు అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము.2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం అయినా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకటనర్సయ్య ,రాష్ట్ర కమిటీ సభ్యులు యం.కృష్ణస్వామి గౌడ్, సురుగు రాజేష్ గౌడ్ మరియు సుదగాని రమేష్ గౌడ్ పాల్గొన్నారు

డిమాండ్స్..

రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి.

కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలి.

పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి.

50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి.

నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలి. నేక్లెస్ రోడ్డు లో మూసివేసిన నీరాకేఫ్ ను వెంటనే తెరిపించాలి.నందనములోని ప్రాజెక్ట్ కు తగిన నిధులు కేటాయించి ప్రారంభించాలి.

చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి.

కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలి. కేంద్ర ప్రభుత్వం సొసైటీ 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలి.

సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి.

ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలి.సంక్షేమ పథకాలన్నీ వారికి వర్తింప చేయాలి.

కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

విద్య,ఉద్యోగం,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ,లిక్కర్ షాపుల్లో గౌడులకు 25శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి.

ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.

కల్లు షాపులపై ఎక్సైజ్ దాడులను అరికట్టాలి.

# పుల్వామా దాడి నీ ఖండిస్తూ ఏఎస్ రాజు నగర్ లో రక్తదాన శిబిరం...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 వెలుతురు:** పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి అమరులైన బ్లాక్ డే రోజు సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆ వీరులను స్మరించుకుంటూ యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పిస్తున్నాం అన్నారు. అమర వీరుల ప్రాణాలు వెలకట్టలేనివని, యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహా రక్త దానం శిబిరం నిర్వహించడం వారికి మనం ఇచ్చే ఘన నివాళులని యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పదని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ గవ్వల భరత్ కుమార్, హైదరాబాద్ కన్వీనర్ రుద్ర అభిరామ్ గౌడ్, కో కన్వీనర్ శివ గౌడ్, ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించగా నాయకులు, సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దొడ్ల రామ కృష్ణ గౌడ్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగిస్తాం..

**- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 వెలుతురు:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయోత్సాహాన్ని త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) ఎన్నికల్లో మరింత బలోపేతం చేస్తామని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం బాలానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఈ అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సమావేశానికి బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ అధ్యక్షత వహించగా, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రభంజనం గ్రేటర్ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధ సమయంలో సైనికులు చూపించే సమన్వయం, పట్టుదలతోనే బూత్ స్థాయి కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతి పరులను గుర్తించి, సమగ్ర వివరాలు సేకరించి ఎన్నికల వ్యూహాన్ని అమలు చేయాలని సూచించారు. “కష్టపడితే విజయం తథ్యం. ఇప్పటి నుంచే కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రారంభించాలి” అని అన్నారు. సమావేశంలో పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి కార్యకర్త తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించాలని, విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బంధిగా నరసింహ, అడ్వకేట్ హుస్సేన్, ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, ఓబీసీ నరేష్, మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సోనూ అర్షద్, గజానంద్ శేఖర్, జిల్లా శివ, ఇమ్రాన్, ముస్తఫా, సోహైల్, అక్రమ్, రుక్మద్దీన్, జమ్మా, శ్రీకాంత్, పీటర్, రాము, షేక్ సావుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపిస్తా

### - కావేరి నాగేళ్ల సుధాకర్



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 14:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డ్ కౌన్సిలర్ గా కావేరినాగేళ్ల సుధాకర్ 109 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఆడబిడ్డ పెండ్లికి 10, 116 /- రూ. అందజేస్తానని, గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని, గ్రామంలో ప్రతి సంవత్సరం మహాలింగేశ్వర స్వామి జాతరకు తన వంతుగా 25 వేల రూపాయలు సహాయం అందజేస్తానని, ముఖ్యంగా శివనేని గూడెంలో ఉన్నటువంటి కోతుల బెడద నివారణ కోసం పాటుపడతానని, గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల నిర్మూలనకై పోరాడుతానని, గ్రామంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి, శివాలయం,దేవాలయ ఆలయ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతినిత్యం దీపారాధన చేసే విధంగా కృషి చేస్తానని, గ్రామంలో ఉన్న స్కూల్ నుండి మహా శంభులింగేశ్వర దేవస్థానం వరకు విద్యుత్ స్తంభాలను మరియు స్క్రీన్ లైట్లు ఏర్పాటు చేస్తానని, గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తడంతో ఫిల్టర్ వాటర్ ను ఏర్పాటు చేస్తానని, పరిశుభ్రత, మురుగు కాలువ నీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో సంప్రదించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని, గ్రామంలో విద్య వైద్య , సదుపాయాలు గ్రామస్తులకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తానని, అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు గ్రామంలోని ప్రతి ఓటర్ సభ్యులకు పాదాభివందన నమస్కారాలను తెలుపుతున్నానని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి

**- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

**- మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 14:**

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ అయినందున జనరల్ స్థానంలో బీసీ మహిళకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని, గతంలో కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ స్థానంలో అగ్రవర్ణాలకే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ రెండింటిని అగ్రవర్ణాలకే కేటాయించి బీసీలను మోసం చేశారని కావున జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం, మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 48 వార్డులలో సగానికి పైగా బీసీలు గెలుపొందారని కావున అ జనాభా దామాషా ప్రకారం బీసీలకు మున్సిపల్ చైర్మన్ ఇవ్వాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రస్తుతఎమ్మెల్యే (ఎశ్రీఖ ) బత్తుల లక్ష్మారెడ్డి(ఎ శ్రీ తీ )గారు బీసీలకు చైర్మన్ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారుఆ హామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలన్నారు నలగొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అన్ని పదవులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ లాంటి పదవులు అయినా బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు రామకృష్ణ నరేష్ రోహిత్ రవి గోపాల్ వెంకటేష్ లవన్ క్రాంతి శేఖర్ రమేష్ రాములు సురేందర్ లక్ష్మీ సుధా అనురాధ జ్యోతి శ్వేత రాధా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఈ బడ్జెట్ సమావేశాల్లో దివ్యంగలకు దిక్కుగా నిలిసెల బడ్జెట్ ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం.

### - డాక్టర్ ఎన్ అశోక్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 14:**



శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు దిక్కు తోచలేని పరిస్థితిలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని నిలబడి సమాజంలో నడవాలంటే ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వారికి ఎక్కువ నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టే బడ్జెట్లో. ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా ఈసారి అంతకు రెండింతలు బడ్జెట్ కేటాయించి అన్ని విధాలను దివ్యాంగులు ముందుకు పోవడానికి వారికి సహకారం అందించాలని. ఇప్పటికీ ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకోకుండా సమాజంలో గౌరవం లేకుండా చేస్తున్నందువల్ల సుప్రీంకోర్టు హైకోర్టులే వారి గురించి దశ నిర్దేశం చెప్పే స్థాయికి వచ్చినందువల్ల తక్షణమే ప్రభుత్వాలు వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి వారి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి వారిని ఒక స్థాయిలో ఉండేలా చేయాలని కోరారు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసి దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం చేయవలసి వస్తుందని. అన్ని శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు నింపకుండా నియమ నిబంధనలు పాటించకుండా ఇప్పటికే దివ్యాంగులను రోడ్డుపై పడేసిన ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడానికి బడ్జెట్ కేటాయించాలి.

## మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా గాజుల ముఖేష్ గౌడ్

**మంచిర్యాల వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 14:**

మొన్న వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికున్నట్టు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శనివారం ప్రకటించారు. అదే విధంగా 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బోట్ల అనిత, 4 వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి, 6 వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత - రాకేష్, లక్షట్టిపేట మున్సిపాలిటీ 1 వ వార్డు కౌన్సిలర్ బుద్దే సిద్దార్థ, చెన్నూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి, మరియు 18 వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ ను బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని రఘునాథ్ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నుమాయిష్ లో సముద్ర ద్వారకా టెంపుల్ సెట్

**నాంపల్లి ఫిబ్రవరి 14 (వెలుతురు):** భారత ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో భవిష్యత్తు తరాలకు తెలిసేలా కృషి చేస్తున్న జై ద్వారక క్యాంపెయిన్ వ్యవస్థాపకులు రవింద్రజిత్ కు రెండు ప్రపంచ రికార్డులు దక్కాయి. శ్రీకృష్ణుడు పాలించిన ద్వారక నగర చరిత్రను ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏ.ఆర్) మొబైల్ మూవీ థియేటర్ , సిరీస్ ద్వారా ప్రజలకు చేరువ చేసిన రవింద్రజిత్ కు ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మెడల్స్ అందజేశారు.






హైదరాబాద్ నాంపల్లి నుమాయిష్ లో ఏర్పాటు చేసిన సముద్ర ద్వారకా టెంపుల్ సెట్ స్టాల్ లో వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ అవార్డ్స్ ను రవింద్రజిత్ బృందానికి బహుకరించారు. జై ద్వారక క్యాంపెన్ ద్వారా పురాణ ప్రఖ్యాతి గాంచిన సముద్ర ద్వారక వారసత్వాన్ని ఆధునిక డిజిటల్ కథల రూపంలో ప్రపంచానికి పరిచయం చేస్తూన్నామని రవింద్రజిత్ తెలిపారు. ముక్యంగా యువతలో భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు ద్వారక నగర సముద్ర చరిత్రపై అవగాహన పెంపొందించడమే తమ లక్ష్యమని అన్నారు. పురాతన జ్ఞానాన్ని ఆధునిక తరాలకు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

## పుల్వామా అమర వీరులకు యువత నివాళి

**- సింగపూర్ వార్డులో కొవ్వొత్తుల ర్యాలీ**

**శంకర్ పల్లి, వెలుతురు ఫిబ్రవరి 14 :** పుల్వమాలో జరిగిన దారుణ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్లకు శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ వార్డులో యువకులు ఘన నివాళు లర్పించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల స్మరణార్థం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి తమ దేశభక్తిని చాటుకున్నారు. సాయంత్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. యువకులు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని "అమర జవాన్లు అమరులు", "వీరులకు వందనం" వంటి నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ర్యాలీ ముగింపు సందర్భంగా రెండు నిమిషాల మౌనాన్ని పాటించి వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన యువ నాయకులు, పుల్వామా ఘటన దేశ చరిత్రలో మర్చిపోలేని విషాద ఘటనగా పేర్కొన్నారు. దేశ భద్రత కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. యువత దేశ సమగ్రత, భద్రత కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో ఉండాలని పిలుపునిచ్చారు.





## జగిత్యాలలో విచిత్ర పరిస్థితి

**- జీవన్ రెడ్డి, సంజయ్‌ల పోటాపోటీ క్యాంపులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ( వెలుతురు)** మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం రెండు పార్టీలు ప్రయత్నాలు చేయటం చూస్తుంటాం. కానీ, జగిత్యాలలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకే చెందిన జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులతో వేర్వేరుగా క్యాంపులు ఏర్పాటు చేశారు. శుక్రవారమే కాంగ్రెస్ బీ ఫాం మీద గెలుపొందిన నేతలు, స్వతంత్రులు, ఎంఐఎం కౌన్సిలర్లతో కలిపి 23 మందితో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపునకు బయలు దేరగా.. శనివారం తన వర్గంలోని 14 మంది కౌన్సిలర్లతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టడంతో జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఈ



పదవి కోసం నలుగురు పోటీ పడుతుండగా.. జీవన్‌రెడ్డి వర్గానికి వరిస్తుందా లేక సంజయ్ వర్గానికా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అయితే, ఛైర్‌పర్సన్ పదవి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## కోమటిరెడ్డి ధైర్యం ఏంటీ...

**నల్గొండ, ఫిబ్రవరి 14, ( వెలుతురు)** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలనే సాధించింది. ఈ విజయంతో సంబరాల ఊపులో ఉన్న టైంలోనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే డైరెక్ట్‌గా సీఎం కుర్చీనే టార్గెట్ లాక్కుంటానని హెచ్చరించారు. ఇప్పుడే కాదు ఆయన గతంలో కూడా ఇలాంటి కామెంట్స్ చాలా చేశారు. తనను పార్టీలోకి తిరిగి తీసుకున్నప్పుడు మంత్రి పదవి ఆఫర్ చేశారని ఇప్పుడు అది కావాలంటూ చాలా కాలం నుంచి పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అయినా ఆయన్ని ఎవరూ పిలిచి మాట్లాడటం లేదు. ఆయన కామెంట్స్ ఆగటం లేదు. ఇప్పుడు మరోసారి కామెంట్స్‌తో వార్తలకెక్కారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు. అయితే ప్రతిపక్షంలో ఉన్న టైంలో ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. తర్వాత అక్కడి నుంచి 2023 ఎన్నికల టైంలో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి పదవి హామీతోనే పార్టీలోకి తీసుకొచ్చినట్టు ఆయన చెప్పుకుంటున్నారు. ఆయన సోదరుడైన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. అందుకే ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి ఇవ్వడం సాధ్యం కాదు. అయినా నాకు మంత్రి పదవి కావాల్సిందేనంటూ మొండికేస్తున్నారు. మంత్రి పదవి ఎలాగైనా సాధించుకోవాలని సమయం వచ్చినప్పుడల్లా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బాణాలు సంధిస్తూనే ఉన్నారు. ఆయన మాటలను ఎవరూ సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఒకట్రెండు సార్లు పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలిచి మాట్లాడింది. కానీ వాటిని పట్టించుకోవడం లేదు. అందుకే రోజు రోజుకు ఆయన విమర్శల డోసు పెరుగుతూనే ఉంది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి మరోసారి మంత్రి పదవి అంశాన్ని ప్రస్తావించారు. పార్టీలోకి తీసుకొని వచ్చినప్పుడు తనకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రిపదవి ఇవ్వాలని రాజగోపాల్ డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే డైరెక్ట్‌గా సీఎం అవుతానంటూ హెచ్చరించారు. ఇకపై పదవి కావాలని అడుక్కోవడం ఉండదని నేరుగా సమయం వచ్చినప్పుడు సీఎం సీట్లో కూర్చోవడమే ఉంటుందని హెచ్చరించారు. కచ్చితంగా తనకు మంచి పదవి వస్తుందని కూడా నమ్మకం వ్యక్తం చేశారు. ఇలా మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజున ఇలాంటి అసంతృప్తి స్వరం వినిపించడంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం కూడా సీరియస్‌గా ఉంటోంది. పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటాను అంటూ గతంలో రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై కూడా ఇలానే రాజగోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. ఇది కాంగ్రెస్ రూల్స్‌కు విరుద్ధమని పార్టీని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చే ప్రయత్నాలు ఉన్నాయని ఎక్స్ వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. గత ఆగస్టులో జరిగిన మంత్రివర్గ విస్తరణ టైంలో కూడా విమర్శలు చేశారు. ఆస్తులు అమ్మి పార్టీని గెలిపిస్తే తనను మోసం చేశారని మండిపడ్డారు. తనతోపాటు వచ్చిన వారికి మంత్రిపదవులు ఇచ్చారని తనను మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటేనే రాజగోపాల్ రెడ్డికి పడటం లేదు. ఆయన వేర్వేరు పార్టీల నుంచి వచ్చిన వ్యక్తిని నేరుగా సీఎం సీటులో కూర్చోబెట్టడాన్ని తప్పుపడుతున్నారు. అందుకే సమయం వచ్చినప్పుడల్లా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటుంది రేవంతే అనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. అధిష్ఠానం వద్ద ఏదో ఒకటి చెప్పి ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారనే ఆలోచనలో ఉన్నారు. అందుకే సందర్భం ఏదైనా సరే రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే నీ కుర్చీ లాక్కుంటా అంటూ రేవంత్ రెడ్డికే పరోక్షంగా సవాల్ చేస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తలనొప్పిగా మారుతోంది. ఓవైపు రాజగోపాల్ రెడ్డి, మరోవైపు జీవన్ రెడ్డి, ఇంకో వైపు జగ్గారెడ్డి లాంటి వాళ్లతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి విమర్శలు ప్రత్యర్థులకు ఆయుధాలుగా మారతాయని రాష్ట్ర నాయకత్వం ఎన్ని రకాలుగా చెబుతున్నా వీళ్లు మాత్రం తమ పంథం వీడటం లేదు. సోదరుడు వెంకట్‌రెడ్డి కేబినెట్‌లో ఉండగానే రాజగోపాల్ రెడ్డికి పదవి ఎలా లభిస్తుందని పార్టీలోని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. స్కూల్ పిల్లాడి మాదిరిగా మారం చేస్తున్నారని అంటున్నారు.

## గురుకులం హాస్టల్ లో పేరెంట్స్ & టీచర్స్ కమిటీ సమావేశం



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 14:** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం సమీపంలో నకరేకల్ ఎస్సీ గురుకులం హాస్టల్ లో తల్లిదండ్రుల కమిటీ సమావేశం గురుకులం కార్యదర్శి ఆదిత్య కృష్ణ ఆధ్వర్యంలోప్రతినెల రెండవ శనివారం గురుకులం హాస్టల్లోనాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలని టీచర్లు సరైన సమయానికి రావాలని భోజన వసతులు మెను పాటించాలని అలాగే చదువు విషయంలో అదనపు సమయం పిల్లలు చదువులో మెరుగుపరచాలని అలాగే క్రీడలలో రాణించాలని ఆయన కోరారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ నర్సింగరావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు సరైన మార్గంలో నడిచే పిల్లలకు చదువు విషయంలో సహకరిస్తామని తెలిపారు పిల్లలు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని భావి భవిష్యత్తును కాపాడాలని అందుకు తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైందని అలాగే ఉపాధ్యాయుని పాత్ర కూడా అంతే విలువని ఆయన కొనియాడారు. సమావేశంలో తల్లిదండ్రుల కమిటీ విద్యా శ్రీ కోశాధికారి మర్రి రమేష్, కమిటీ సభ్యులు రేకల భిక్షం, దశరథ,సైదులు, టీచర్లు వైస్ ప్రిన్సిపల్ శశిధర్,సుధాకర్,భద్రయ్య, ఫిరోజ్ ఖాన్, కొంగరి వెంకటేశ్వర్లు, మహేష్ పాల్గొన్నారు.

## పుల్వామా ఉగ్రదాడిలో అమరవీరులకు విజేత హై స్కూల్‌లో ఘన నివాళులు



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి వేషధారణలతో పాల్గొని సైనికుల త్యాగాన్ని స్మరించుకున్నారు. పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠను అలవరుచుకోవాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, జవాన్ల ధైర్యసాహసాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావనలను మరింతగా పెంపొందించేందుకు పాఠశాల కృషి చేసిందన్నారు.

## ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ**




**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ( వెలుతురు)** మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# రాత మారని గీతా వృత్తి దారుల బ్రతుకులు

## - గీతా వృత్తి దారుడు గట్టు ఐలయ్య గౌడ్ మృతి



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 14:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య గౌడ్ గారు గౌడ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఉదయం 11-20 నిమిషాలకు తాటి చెట్టు పైన నుండి పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు. కుటుంబాన్ని పెద్ద దిక్కు అయినా గట్టు ఐలయ్య చనిపోవడం వలన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తు ప్రభుత్వం అతని కుటుంబానికి త్వరంగా ఎక్స్‌గ్రేషియా అందించాలని అలాగే ఈ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి రాష్టం లోని గీతా వృత్తి దారులందరికి సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# జీవో నెంబర్ 25 ని సవరించాలి

## తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 14:** ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశీరావు మరియు పూజ రి రమేశల ఆధ్వర్యంలోజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలఎల్బీనగర్ లో జరిగిన తపస్ రంగారెడ్డి జి ల్లాకార్యనిర్వాక వర్గసమావేశంకు ముఖ్యఅతిధిగా హాజరైన తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 25 నిసవరించాలని ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చి న హామీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో మూతపడకుండా చూడాలని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కుఅనుగు ణంగాప్రభుత్వపాఠశాలల ప్రతిష్టతకు కృషిచేయాలని అన్నారు తపస్ రాష్ట్రప్రధానకా ర్యదర్శి తెల్కపల్లి పెంటయ్యమాట్లాడుతూ విద్యారం గా ఉపాధ్యాయులసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని అన్నారు పిఆర్ సి మరియు డిఎల మంజూరు కోసంత్వ రలోఉద్యమకార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు తపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి కాను గంటి హనుమంతరావు మాట్లాడుతూఉపాధ్యాయుల సంక్షేమం కోసంసమాజం ఆలోచించే రోజు లు రావాలని ప్రభుత్వంప్రకటించే నూతన ఆరోగ్య పథకం ఉపాధ్యాయ ఉద్యోగులకు పూర్తిగాఉ పయోగపడేలా ఉండాలని అన్నారు ఈసందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా మోరలక్ష్మణ్ జి ల్లామహిళ కన్వీనర్ గా.వనంసుమ రంజిత కోశాధికారిగా దూత కృష్ణలను మరియు జిల్లా ఉపా ధ్యక్షులను జిల్లా కార్యదర్శులను జిల్లా కార్యవర్గ సభ్యులను ప్రకటించివారి చేత ప్రమాణస్వీకా రంచేయించడం జరిగింది ఈకార్యక్రమంలో రాష్ట్రభాద్యులు శ్రీహరికృష్ణ శ్రీనివాస్ రెడ్డి.విద్యావతి యుగంధర్ రెడ్డి రాజి రెడ్డిమహేష్ కుమార్ మరియు వివిధ మండలాలఅధ్యక్ష ప్రధానకార్య ద ర్శులు మరియు తపస్ సంఘ కార్యకర్తలుపాల్గొన్నారు

# మూడున్నర దశాబ్దాల విలువల జర్నలిజానికి ప్రతీకగా మెరుగు చంద్రమోహన్ జన్మదిన వేడుకలు






**కుషాయిగూడ,ఫిబ్రవరి 14 వెలుతురు:** సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్ (సీఎం) జన్మదిన వేడుకలు శనివారం కుషాయిగూడలోని శ్రీరామ్ బ్రేకర్స్ అండ్ స్వీట్స్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చంద్రమోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సహచర జర్నలిస్టులు పాల్గొని కేక్ కట్ చేయించి ఆయనను ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్, బీఆర్ఎస్ నాయకుడు గంప కృష్ణ గుప్తా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి అంకితభావంతో పనిచేస్తూ విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తున్న చంద్రమోహన్ సేవలను ప్రశంసించారు. "నిజాయితీ, నిబద్ధత, ప్రజాపక్ష ధోరణి కలగలిపిన జర్నలిజం అంటే మెరుగు చంద్రమోహన్ గారే ఉదాహరణ" అని పేర్కొన్నారు.పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తూ యువ పాత్రికేయులకు మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి చంద్రమోహన్ అని కొనియాడారు. కష్టసుఖాల్లో సహచరులకు అండగా నిలిచే స్వభావం ఆయనదని, వార్తలను కేవలం ప్రచురించడం మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు. కేక్ కటింగ్ అనంతరం అభిమానులు, మిత్రులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తన్నీరు శ్రీనివాస్, వాసు, బెలిదే అశోక్, శనిగరం అశోక్, వెంకట్, కీర్తి శ్రీనివాస్, యవాపురం రవి, పటేల్ నరసింహ, ఆంజనేయులు, యాట రాజు, రవి యాదవ్, రియాజ్, వెంకటాపురం రవి, నరసింహ, రామచంద్ర మూర్తి, బాలకృష్ణ గౌడ్, బుడంపల్లి నిరంత్, సింగం రాజు, నరేష్, దొమ్మాటి కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, హుస్సేన్, చిత్తారి, విష్ణు మోహన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన మరో ఇద్దరు ఇండిపెండెంట్ కార్పొరేటర్లు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో చేరిన 17, 39వ డివిజన్ కార్పొరేటర్లు
- కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్
- బీజేపీతో సంప్రదింపులు చేస్తున్ మరో ఆరుగురు కార్పొరేటర్లు
- మేయర్ ఎన్నిక నాటికి బీజేపీ బలం అనూహ్యంగా పెరిగే అవకాశం

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 14:** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కొద్దిసేపటి క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ శనివారం రోజున హైదరాబాద్ కు విచ్చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. మొన్న (శుక్రవారం) రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్ బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది. వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం... రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం...వంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్న



ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# రాచకొండ హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

## సంస్థాన్ నారాయణపురం గ్రామంలో గంథం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 14:**



మంచాల మండలం సరిహద్దు యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంరాచకొండ హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సుఉత్సవాల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం గ్రామంలోచిన్న మజీద్ ప్రక్కన.మహమ్మద్ సులేమాన్ నివాసంవద్ద జరిగిన గంథం ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ కేజీఎన్9 టీవీ చైర్మన్ మహ మ్మద్ వహీద్ ముందుగాచిన్న మజీద్ ప్రకన్నమహమ్మద్ సులేమాన్ నివాసంవద్ద ముస్లిం పెద్దలు గంథానికి ప్రత్యేక నమాజ్ చేసి అనంతరం గంథం ఊరేగింపుగా గ్రామంలోఅన్ని వీధులు తిరుగు కుంటూ దర్గావద్దకు చేరుకొని గంథం రాచకొండ హజ్రత్ గాలిబ్ దర్గాలోసమర్పించారు అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మునుగోడు నియోజకవ ర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ కేజీఎన్ 9 టీవీ చైర్మన్ కలిసిమునుగోడు నియోజకవ ర్గంఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంత్రి కావాలని రాచకొండ గాలిబ్ ద ర్గాలో దట్టి సమర్పించి పూలువేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు రాబోయే ఉర్సుఉత్సవాల్లో ఎమ్మె ల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రమంత్రిగా ఉర్సుఉత్సవాల్లో పాల్గొనాలని.ఆ అల్లాని కోరు కున్నారు ఈకార్యక్రమంలో సేవాలాల్ సేనరాష్ట్ర నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సె ల్ నాయకుడు ఆంగోత్ రామునాయక్ నారాయణపురం గ్రామ వార్డుసభ్యులు భాస్కరాచారి క ట్ల వనజ చింతలశైలజసత్యనారాయణ సభావత్ రఘునాయక్ పందుల యాదగిరి గౌడ్ గ్రామ స్తులు రాచకొండరమేష్ పున్నంయాదగిరి క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పలవెంకటేష్ గునిగంటి రా జుగౌడ్ లింగంపల్లిజంగయ్య చంద్రకాంత్ హర్షత్ అల్తాఫ్ ఉమఫారుక్ జాంగిర్ షరీఫ్ రియాజ్ షరీఫ్ మాధగోనిరాజు స్వామితదితరులుపాల్గొన్నారు

# ఓసి ల మహా ధర్నాకు మద్దతివ్వండి

## - పార్లమెంట్ సభ్యుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు ఆహ్వాన పత్రం అందించిన పోలాడి రామారావు.

**బషీర్ బాగ్ వెలుతురు 14 ఫిబ్రవరి :** ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న డిల్లీలో జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నాకు మద్దతు తెలపాలని శనివారం పార్లమెంట్ సభ్యుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ నూ ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు కోరుతూ నాయకుల తో కలిసి శనివారం డిమాండ్లతో కూడిన వినతిత్రాన్ని, మహా ధర్నా ఆహ్వాన పత్రం అందజేశారు. ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారని రామారావు కృతజ్ఞతలు తెలిపారు ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాలఫలాలు , ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగి అవకాశాలు కోల్పోయారని మండిపడ్డారు.. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుపేద ఓసి లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జనరల్ స్థానాల్లో సైతం ఓసి లు తట్టుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలో 16డివిజన్లు జనరల్ కేటగిరికి రిజర్వు కాగా 12చోట్ల ఓసి లు పోటీ చేయలేక పోయారన్నారు. అలా రాష్ట్ర వ్యాప్తంగా ఓసి లు ఆర్థిక పరిస్థితులు, అధికార పార్టీ నేతల బెదిరింపుల కారణంగాపోటీకి దూరంగా ఉన్నారన్నారు.జనరల్ స్థానాల్లో కూడా ఓసి లకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి చేయూతనిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తే వాటిపైనా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రామారావు డిమాండ్ చేశారు. ఓసి ల మహా ధర్నాకు మద్దతివ్వండి పార్లమెంట్ సభ్యుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు ఆహ్వాన పత్రం అందించిన పోలాడి



రామారావు. ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న డిల్లీలో జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు . ఈ మేరకు డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నాకు మద్దతు తెలపాలని శనివారం పార్లమెంట్ సభ్యుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ నూ ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు కోరుతూ నాయకుల తో కలిసి శనివారం డిమాండ్లతో కూడిన వినతిత్రాన్ని, మహా ధర్నా ఆహ్వాన పత్రం అందజేశారు. ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారని రామారావు కృతజ్ఞతలు తెలిపారు ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాలఫలాలు , ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసి లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు జేఏసీ రాష్ట్ర నాయకులు గౌతం రెడ్డి, సమ్మిరెడ్డి,సంపత్ రావు, రమణయ్య, బుచ్చి రెడ్డి, ఉపేందర్, చంద్ర గుప్త తదితరులు పాల్గొన్నారు

# పాతబస్తీలో రాత్రివేళ పోలీసుల సోదాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ( వెలుతురు)** భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో మారణాయుధాలు, గంజాయి, ఇతర నిషిద్ధ పదార్థాల కోసం పోలీసులు ప్రతి మూలనూ గాలించారు. నేర ప్రవృత్తి



కలిగిన వారు తమ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని డీసీపీ కిరణ్ ఖరే హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే రౌడీ షీటర్లకు రూ. 50,000 నుండి రూ. 1,00,000 వరకు జరిమానాతో పాటు కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక రోజుతో ముగిసే ప్రక్రియ కాదని, రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా సోదాలు ఉంటాయని హెచ్చరించారు.

# రాజకీయ విరాళాల్లో బీజేపీకి రూ. 3,157 కోట్లు, కాంగ్రెస్‌కు రూ. 298 కోట్లు

- 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా బీజేపీకి భారీగా విరాళాలు
- మొత్తం నిధుల్లో 82.52 శాతం వాటాతో బీజేపీకి అగ్రస్థానం
- కాంగ్రెస్‌కు 7.81 శాతం, తృణమూల్‌కు 2.67 శాతం మాత్రమే దక్కిన నిధులు
- విరాళాలు అందించిన రాష్ట్రాల్లో తెలంగాణకు రెండో స్థానం
- ఏడీఆర్ తాజా నివేదికలో వెలుగులోకి వచ్చిన కీలక గణాంకాలు



**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 14:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సింహభాగం దక్కించుకుంది. మొత్తం నిధుల్లో ఏకంగా 82.52 శాతం వాటాను కమలం పార్టీయే పొందగా, మిగిలిన పార్టీలు చాలా వెనుకబడ్డాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ూాణ=) విడుదల చేసిన తాజా నివేదిక ఈ సంచలన వివరాలను వెల్లడించింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టులు వివిధ రాజకీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 3,826.35 కోట్లను పంపిణీ చేశాయి. ఇందులో బీజేపీ ఒక్కదానికే రూ. 3,157.65 కోట్లు అందాయి. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి కేవలం రూ. 298.78 కోట్లు (7.81 శాతం), తృణమూల్ కాంగ్రెస్‌కు రూ. 102 కోట్లు (2.67 శాతం) మాత్రమే లభించాయి. మిగిలిన 19 పార్టీలకు కలిపి రూ. 267.92 కోట్లు అందాయి. విరాళాలు అందించిన కార్పొరేట్ సంస్థల్లో ఎలివేటెడ్ అవెన్యూ రియాల్టీ ఎల్ఎల్‌పీ రూ. 500 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత టాటా సన్స్ (రూ. 308 కోట్లు), టీసీఎస్ (రూ. 217 కోట్లు), మేఘా ఇంజినీరింగ్ (రూ. 175 కోట్లు) ఉన్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర నుంచి అత్యధికంగా రూ. 1,225 కోట్లు రాగా, తెలంగాణ నుంచి రూ. 358 కోట్లు అందడం గమనార్హం. దేశంలో మొత్తం 20 రిజిస్టర్డ్ ఎలక్టోరల్ ట్రస్టులు ఉండగా, కేవలం 10 ట్రస్టులు మాత్రమే తమ విరాళాల వివరాలను సమర్పించాయి. ఇంకో 5 ట్రస్టులు తమకు విరాళాలే రాలేదని తెలిపాయి. మరో 5 ట్రస్టుల నివేదికల గడువు ముగిసినా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో లేవని ఏడీఆర్ తన విశ్లేషణలో పేర్కొంది. ఈ లెక్కలు కూడా బయటకు వస్తే విరాళాల మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

# ముంబైలో కూలిని మెట్రో పిల్లర్

- నలుగురు వ్యక్తులకు గాయాలు



**ముంబై,ఫిబ్రవరి14( వెలుతురు):** ముంబైలోని ఓ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్‌లోని కొంత భాగం శనివారం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగ్రాతులను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన ములుండ్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. నిర్మాణంలోని పిల్లర్‌లో కొంత భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో.. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వారు శిథిలాల కింద చిక్కుకున్నారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పిల్లర్ శిథిలాలు కూలిపోవడంతో అక్కడ పార్క్ చేసిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. శిథిలాలను తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. రక్షణ చర్యలు కొనసాగుతుండగా, మరికొందరు శిథిలాల కింద చిక్కుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు

- యూఐడీఏఐ కొత్త డిజైన్ ప్రతిపాదన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు):** దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటోకాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు. ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది. ఈ ఫోటోకాపీలు నేరగాళ్ల చేతికి చిక్కితే గుర్తింపు చోరీ (ఐడెంటిటీ థెఫ్ట్), ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని యూఐడీఏఐ గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా జారీ చేయబోయే ఆధార్ కార్డులపై కేవలం కార్డుదారుడి ఫోటో, ఒక ప్రత్యేకమైన ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించాలని యూఐడీఏఐ యోచిస్తోంది. ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలన్నీ ఈ క్యూఆర్ కోడ్‌లో భద్రంగా నిక్షిప్తమై ఉంటాయి. గుర్తింపు ధృవీకరణ అవసరమైనప్పుడు, సంబంధిత సంస్థలు తమ వద్ద ఉన్న అధీకృత యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను సరిచూసుకుంటాయి. దీనివల్ల కేవైసీ ప్రక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, వ్యక్తిగత సమాచారానికి పూర్తి భద్రత లభిస్తుంది. గత ఏడాది నుంచే ఈ మార్పులపై కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది. ఆధార్ ఫోటోకాపీల ద్వారా జరిగే దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త నిబంధనలు తీసుకొస్తున్నామని యూఐడీఏఐ సీఈవో భువనేశ్ కుమార్ ఇటీవలే ఒక సమావేశంలో స్పష్టం చేశారు. ఇటీవల విడుదల చేసిన కొత్త ఆధార్ మొబైల్ యాప్‌లో కూడా లాగిన్ అయిన తర్వాత కేవలం ఫోటో, క్యూఆర్ కోడ్ మాత్రమే కనిపించేలా మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదన అమలైతే ఆధార్ గోప్యత మరింత పటిష్ఠం అవుతుందని, మోసాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అత్యంత అవినీతి పరుడుగా మారుతున్న ఓటర్

## అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును అపహాస్యం చేస్తున్న ప్రజలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:** ఎన్నికలనగానే నాలుగు పార్టీల దగ్గర వసూలు చేసుకోవడానికి ఓటర్ స్లిప్పులను జిరాక్సులు తీయించి పెట్టుకుంటూ ఎక్కువ డబ్బిచ్చినోడిని గెలిపించి తక్కువ డబ్బిచ్చినోడిని ఓడిస్తున్నారు అంటే ఎక్కువ డబ్బు మీద తక్కువ డబ్బు ఓడుతుంది పని,సేవకు విలువ లేకుండా డబ్బుకు విలువ పెరిగి ఒకడు గెలిస్తే ముగ్గురు ఓడి అప్పుల పాలైతున్నారు ప్రజలకు ఓటు విలువ తెలవాలంటే ఓట్లను రద్దు చేయాలి ఎన్నికల స్థానంలో వేలం పాటలు నిర్వహించాలి

### ఈ క్రింది విధంగా

1.గ్రామం లో వార్డు మెంబర్ కు మినిమం 2 లక్షలు
2.ఉప సర్పంచ్ పదవికి మినిమం 5 లక్షలు
3.సర్పంచ్ కు మినిమం 15 లక్షలు
4.ఎంపీటీసీ లకు మినిమం 10 లక్షలు
5.ఎంపీపీ కి మినిమం 50 లక్షలు రూపాయలు
6.జెడ్పీటీసీ కి మినిమం 40 లక్షలు
7.జెడ్ పీపీకి మినిమం 2 కోట్లు
8.వార్డు కౌన్సిలర్ కు మినిమం 20 లక్షలు
9.మునిసిపల్ చైర్మన్ కు మినిమం 3 కోట్లు
10.డివిజన్ కార్పోరేటర్ కు మినిమం 30 లక్షలు
11.కార్పోరేషన్ మేయర్ కు మినిమం 20 కోట్లు
12.ఎమ్మెల్యేకు మినిమం 20 కోట్లు
13.రాష్ట్ర మంత్రి పదవికి మినిమం 100 కోట్లు
14.రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి 1000 కోట్లు
15.గవర్నర్ పదవికి మినిమం 200 కోట్లు
16.ఎంపీకి మినిమం 50 కోట్లు
17.కేంద్ర మంత్రికి మినిమం 500 కోట్లు
18.ప్రధాన మంత్రి పదవికి మినిమం 30 వేల కోట్లు
19.రాష్ట్రపతి పదవికి మినిమం 2000 కోట్లు

పై విధమైన మినిమం ధరలతో సర్కారు వారి పాటగా ఎన్నికల సంఘం ఎన్నికలను రద్దు చేసి పదవులకు వేలం పాట పెట్టాలి అప్పుడు ఎవడైతే ఎక్కువ పాడుకుంటాడో వానిదే పదవి, వానొక్కనివే డబ్బులు మిగతా వాళ్ళంతా సేఫ్ పెట్టుబడి దారుల పాలన రావాలి వ్యాపార రీతిన పాలన సాగాలి సంక్షేమ పథకాలు ఎత్తివేయాలి ఖర్చు పెట్టిన డబ్బులను దర్జాగా వసూలు చేసుకునే విధంగా టాక్సులు పెంచాలి నాకు ఇళ్ళు కావాలి నాకు పెన్షన్ కావాలి నాకు బడి కావాలి నాకు ఆరోగ్య శ్రీ కావాలి అని అడిగే హక్కు ప్రజలకు లేకుండా చేయాలి ఓటు విలువ తెలవని ప్రజలకు సంబంధం లేకుండా పదవుల పంపకాలు జరగాలి.... అప్పుడు ఎన్నికల కోడ్ బాధ ఉండదు పది పదిహేను రోజుల పాటు ప్రచార హోరు ఉండదు మందు,విందు,మైకుల మోతలు,సభలలో నాయకుల రోత మాటలు ఏవీ ఉండవు. ప్రజల జీవనం యదావిధిగా ఏ పట్టింపూ లేకుండా సజావుగా సాగుతుంది. నిన్నటి ఎన్నికల్లో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీలు,ప్రజలు,



నాయకులూ గెలవలేదు కేవలం డబ్బే గెలిచింది. డబ్బే ఓడింది. ఓటరు మాత్రం దిగజారిండు ఓటర్ లు ఎన్నికల షెడ్యూల్ వచ్చే దాకా భారతీయుడులో కమల్ హాసన్ లా ఉంటారు, షెడ్యూల్ రాగానే అపరిచితుడు పైసాసురుడు రూపంలో చొరబడతారు.... పాశవికమైన తోడేళ్ళలా మారిపోతారు. అభ్యర్థుల రక్తమాంసాలను పీక్క తింటారు. మందు కావాలి,విందు కావాలి అన్నింటికీ మించి అయిదేళ్ల తన భవిష్యత్తు ను తాకట్టు పెడుతున్నందుకు డబ్బు కావాలి.... అభ్యర్థి గెలిచినోడైనా ఓడినోడైనా నాశనమై పోవాలి.... ఈ పరిస్థితుల్లో గెలిచినోడు డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తాడు.... ఓడినోడు ఆర్థికంగా చితికి పోయి రోడ్డున పడతాడు.... అభ్యర్థుల నుండి డబ్బులు వసూలు చేయడంలో మహిళామణులు శీల్ రాకాసులుగా అవతారమెత్తుతున్నారు.... కానీ ఈ ఒరవడి సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.... మంచి వారిని, నిజాయితీగా సేవ చేసే వారిని ఓడగొట్టుకుని లంగలను,రౌడీలను, పెట్టుబడి దారులను డబ్బులు తీసుకుని గెలిపించుకుని,వాడేం చేయడు,వీడేం చేయడు అని అత్యంత అవినీతి పరుడైన ఓటర్ మహాశయులు నీతి కబుర్లు చెప్పడమే కొసమెరుపు.... నాయకులు కాదు ప్రజలు దిగజారుస్తున్న రాజకీయాలలో మార్పు రావాలంటే ఖచ్చితంగా ఎన్నికల స్థానంలో వేలం పాటలు మొదలవ్వాలని ఆశిస్తూ....

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

- రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు
- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- విభజన సమస్యలతో పాటు, గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు
- బడ్జెట్ అంటే కేవలం లెక్కలు మాత్రమే కాదు
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్





**అమరావతి,ఫిబ్రవరి14 వెలుతురు:** 2026-27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఒటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025- 26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లుకు చేరింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026-27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2026-27 వార్షిక బ్జడెట్: రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,మగ్ర శిక్ష రూ.2,946 కోట్లు ఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లు కేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్ కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు జలవనరుల శాఖ - రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ - రూ.735 కోట్లు, గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు, హోం శాఖ - రూ.9,165 కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు కొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అదృష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న గృహిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు. బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట్రాన్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. ఘాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళ్లు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.


# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం

- కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):** హైదరాబాద్ బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

# హంగ్ మున్సిపాలిటీస్..

- జోరందుకున్న క్యాంపు రాజకీయాలు
- చైర్మన్ పీఠాలను దక్కించుకునే యత్నం
- పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు
- అభ్యర్థులను ప్రత్యేక శిబిరాలకు తరలింపు




**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ కార్పోరేషన్లకు మినహా జరిగిన ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. జగిత్యాల జిల్లా రాయికల్, జనగామ, జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, వడ్డేపల్లి,అలంపూర్, కరీంనగర్ జమ్మికుంట, కుమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, క్యాతనపల్లి, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, కే సముద్రం, మహబూబ్ నగర్ జిల్లాలో దేవకద్ర, మేడ్చల్ జిల్లాలో అలియాబాద్, నారాయణ పేట జిల్లాలో నారాయణపేట, నిర్మల్ జిల్లాలో బైంసా, ఖనాపూర్, నిజామాబాద్ జిల్లాలో బోధన్, రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ, రంగారెడ్డిజిల్లా మొయినాబాద్, సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, సంగారెడ్డి జిల్లా కోహిర్, జహీరాబాద్, వనపర్తిజిల్లా అమరచింత, వరంగల్ జిల్లా వర్ధన్నపేట, యాదాద్రిజిల్లా పోచంపల్లి, మెదక్ జిల్లా నర్సాపూర్, మెదక్ మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలకు ఓటర్లు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారు. మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలకు స్వతహాగా వార్డుల్లో మెజారిటీ సభ్యుల బలం లేకుండా పోయింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకం కాబోతున్నారు. కొన్ని మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీలు కలిసి సంకీర్ణకూటమిగా ఏర్పడి పాలకవర్గాలను ఏర్పాటు చేయబోతున్నాయి.మెజారిటీ రాని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ పార్టీలు అధికారం చేజిక్కించుకోడానికి ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్ధతుకోసం బేరసారాలుమొదలుపెట్టాయి. ఆయా మున్సిపాలిటీల్లో గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థులను రహస్య స్థావరాలకు తరలించి భారీస్థాయిలో బేరసారాలాడుతున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగేలా చేశాయి. 49 వార్డులతో అతిపెద్ద మున్సిపాలిటీగా ఆదిలాబాద్ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇక్కడ మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే... 25 మంది వార్డు సభ్యుల బలం అవసరం. అయితే ఇక్కడ 21 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. 11 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. 11 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తాచాటారు. కేవలం 6 వార్డుల్లో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకమయ్యారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలను ఖంగు తినిపించాయి. ఇక్కడ 18 మున్సిపాలిటీలున్నాయి. మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 9 మంది వార్డుసభ్యుల మద్ధతు అవసరం. ఇక్కడ 8వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, 8వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థులు కింగ్ మేకర్లుగా మారారు. ఇండిపెండెంట్లు ఏపార్టీకి మద్ధతు ఇస్తారు? ఏపార్టీకి షాకిస్తారోనని ఆసక్తికర చర్చసాగుతోంది. మెదక్ మున్సిపాలిటీలో 32 వార్డులున్నాయి. ఇక్కడ మున్సిపల్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 17 మంది వార్డు సభ్యులుండాలి. కానీ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 15 వార్డుల్లో బీఆర్ఎస్, 14 వార్డుల్లో కాంగ్రెస్, రెండు వార్డుల్లో బీజేపీ, ఒకవార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థి మద్ధతుతోపాటు, ఎక్స్ అఫిషియో సభ్యుల మద్దుతు చాలా కీలకంగా మారింది. మెదక్ మున్సిపాలిటీని కైవసం చేసుకోడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా కసరత్తుచేస్తున్నాయి.మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలోనూ ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. ఇక్కడ 15 మున్సిపాలిటీ వార్డులు ఉన్నాయి. మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 8మంది వార్డు సభ్యులు అవసరం. అయితే కాంగ్రెస్ పార్టీకి ఆరు వార్డులు, 5 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ , నాలుగు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఏ రాజకీయ పార్టీ, ఏపార్టీ మద్ధతుతో పాలక వర్గాన్ని ఏర్పాటుచేస్తుందోనని చర్చనీయాంశమైంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపాలిటీలో 13 వార్డులున్నాయి. ఇక్కడ మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 7 వార్డు సభ్యుల బలం ఉండాలి. కానీ ఇక్కడ ఆరు చోట్ల కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థి ఒక వార్డు, మరో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచారు. ఇక్కడ ఎక్స్ అఫిషియో సభ్యుల మద్ధతుతో ఏ రాజకీయ పార్టీ పాలక వర్గాన్ని ఏర్పాటుచేస్తుందోనని చర్చనీయాంశమైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులున్నాయి. ఇక్కడ పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 7 గురు సభ్యుల మెజారిటీ ఉండాలి. అయితే ఆరు వార్డుల్లో బీఆర్ఎస్, 5 వార్డుల్లో కాంగ్రెస్, ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో విపత్కర పరిస్థితి ఎదురైంది.

అమరచింతలో 10 మున్సిపల్ వార్డులున్నాయి. మూడు వార్డుల్లో కాంగ్రెస్, మూడు వార్డుల్లో బీఆర్ఎస్, మూడు వార్డుల్లో బీజేపీ, ఒకవార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. దీంతో ఇక్కడ పాలకవర్గం ఏర్పాటు రాజకీయపార్టీలకు తలనొప్పిగా తయారైంది. ఇక్కడ ఏ రాజకీయ పార్టీ లీడ్ చేస్తుందనే విషయం చర్చనీయాంశమైంది. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థితోపాటు రాజకీయ పార్టీల ఎత్తుగడ కీలకం కానుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో విచిత్రపరిస్థితి నెలకొంది. ఇక్కడ 37 మున్సిపల్ వార్డులున్నాయి. మున్సిపల్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 19 మంది సభ్యుల మద్దుతు ఉండాలి. ఇక్కడ ఏ రాజకీయ పార్టీకి తగిన బలం లేకుండా పోయింది. దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థులు ఐదుగురు కీరోల్ పోషించబోతున్నారు. 15 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. 14 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మూడు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. ఐదు వార్డుల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల ఏ రాజకీయ పార్టీకి మద్ధతు ఇస్తారోనని చర్చసాగుతోంది. సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపాలిటీలోనూ ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. ఇక్కడ 16 మున్సిపల్ వార్డులున్నాయి. కోహిర్ మున్సిపాలిటీలో పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 9 మంది సభ్యులు అవసరం. 8 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు, 5 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు, ఒక చోట బీజేపీ అభ్యర్థి, రెండు వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో ఏ రాజకీయ పార్టీ అవకాశాన్ని అనుకూలంగా మలచుకుంటుందోనని రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీలో ఫలితాలతో రాజకీయ పార్టీలు ఖంగుతిన్నాయి. ఇక్కడ 20 మున్సిపల్ వార్డులున్నాయి. పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 11 మంది సభ్యుల బలం ఉండాలి. అయితే 8 వార్డుల్లో బీఆర్ఎస్, 6 వార్డుల్లో కాంగ్రెస్, నాలుగు వార్డుల్లో బీజేపీ, రెండు వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక్కడ రాజకీయ పార్టీలు కూటమిగా ఏర్పడి ఎవరికి షాకిస్తారోనని చర్చసాగుతోంది. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో రాజకీయ పార్టీలు విలవిల్లాడుతున్నాయి. ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు షాకిచ్చాయి. 26 మున్సిపల్ వార్డులున్న ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 14 మంది వార్డు సభ్యుల మద్ధతు అవసరం. ఇక్కడ 12 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 4 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తాచాటారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఇండిపెండెంట్ అభ్యర్థులు కింగ్ మేకర్లు కాబోతున్నారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీలోనూ ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలను ఆందోళనకు గురిచేశాయి. ఇక్కడ 18 మున్సిపల్ వార్డులున్నాయి. పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 10 మంది సభ్యుల బలం ఉండాలి. ఏ పార్టీకి 10 మంది సభ్యుల బలం లేదు. 9 వార్డుల్లో బీఆర్ఎస్, 6వార్డుల్లో కాంగ్రెస్, రెండు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు, ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచారు. దీంతో ఇక్కడ ఏరాజకీయ పార్టీ చక్రంతిప్పుతుందోనని చర్చసాగుతోంది. రంగారెడ్డిజిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు షాకిచ్చాయి. మొయినాబాద్ మున్సిపాలిటీలో 26 వార్డులున్నాయి. ఇక్కడ పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 14 మంది సభ్యుల బలం ఉండాలి. ఇక్కడ ఏరాజకీయపార్టీకి 14 మంది సభ్యులు లేరు. పదివార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. 7వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. నాలుగు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు, 5 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో ఇండిపెండెంట్లు కింగ్ మేకర్లు అవుతారా? కింగ్ లవుతారా? అనే చర్చ జోరందుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. వేములవాడ మున్సిపాలిటీలో 28 వార్డులున్నాయి. ఇక్కడ మున్సిపల్ పాలకమండలి ఏర్పాటుకు రాజకీయ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ సభ్యులు లేకుండా పోయారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 13 వార్డుల్లో కాంగ్రెస్ , 8వార్డుల్లో బీజేపీ, 5వార్డుల్లో బీఆర్ఎస్, రెండువార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. వేములవాడ మున్సిపాలిటీలో పాలకమండలిని ఏర్పాటుచేయాలంటే 15 మంది వార్డు సభ్యులుండాలి. 15 వార్డుల్లో ఏ రాజకీయ పార్టీకి బలం లేకుండా పోయింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్ధతుతో కొత్త పాలకమండలిని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మున్సిపాలిటీలో రాజకీయ పార్టీలు ఖంగుతిన్నాయి. ఓటర్ల తీర్పుతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. 38 వార్డులున్న బోధన్ లో 20 మంది సభ్యుల బలం ఉంటే... పాలకవర్గాన్ని ఏర్పాటుకు వీలవుతుంది. ఇక్కడ 20 మంది సభ్యుల బలం రాజకీయపార్టీలకు లేదు. 17 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. 13 వార్డుల్లో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. 5వార్డుల్లో బీఆర్ఎస్, మూడు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ ఏ రాజకీయపార్టీ పాలక వర్గాన్ని ఏర్పాటు చేస్తుందోనని ఆసక్తి నెలకొంది. ఇండిపెండెంట్లు కీ రోల్ పోషించబోతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ఓటర్లు రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగే సమాధానమిచ్చారు. ఇక్కడ 12 వార్డులున్నాయి. పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 7గురు సభ్యుల బలం ఉండాలి. ఇక్కడ నాలుగు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు, మరో నాలుగు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మూడువార్డులను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. ఒకవార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ రాజకీయ పార్టీలు కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. రాజకీయ సమీకరణలు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. నిర్మల్ జిల్లా భైంసాలోనూ విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. 26 వార్డులున్న భైంసా మున్సిపాలిటిలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 14 మంది వార్డు సభ్యుల మద్ధతు కావాలి. ఇక్కడ 12 వార్డుల్లో ఎంఐఎం అభ్యర్థులు గెలిచారు. 7 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తా చాటారు. 5 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. కేవలం ఒకే ఒకవార్డుతో కాంగ్రెస్ సరిపెట్టుకుంది. భైంసాలో ఏ రాజకీయ పార్టీ అవకాశంగా మలచుకుంటుందోనని ఆసక్తికర చర్చ సాగుతోంది. నారాయణపేట జిల్లా నారాయణపేట మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు ఆసక్తిని రేకెత్తించాయి. ఇక్కడ 24 మున్సిపాలిటీలున్నాయి. పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 13 మంది వార్డు సభ్యుల బలం కావాలి. 11 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సత్తాచాటారు. నాలుగు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు. రెండు వార్డులకు బీఆర్ఎస్ పరిమితమైంది. నారాయపేట మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు చక్రం తిప్పుతారా? కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటుందా? అనే చర్చ జోరందుకుంది. మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలో ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. ఇక్కడ 20 మున్సిపల్ వార్డులున్నాయి. పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 11 మంది వార్డు సభ్యుల బలం అవసరం. ఇక్కడ 8 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. 7 వార్డుల్లో బీర్ఎస్ విజయం సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమఫలితాలు వచ్చాయి. ఏ రాజకీయ పార్టీకి మెజారిటీ వార్డుల్లో విజయం దక్కలేదు. దేవరకద్ర మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులున్నాయి. ఈ వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, ఒక్కోవార్డులో బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ మద్ధతుతో కొత్తపాలక మండలిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని సమాచారం. జగిత్యాలజిల్లా రాయికల్ మున్సిపాలిటీలో మిశ్రమఫలితాలొచ్చాయి. రాయ్ కల్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులున్నాయి. ఇక్కడ 5 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు విజయంసాధించారు. మూడు వార్డుల్లో కాంగ్రెస్, మరో మూడువార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. రాయికల్ మున్సిపాలిటీలో పాలకవర్గం ఏర్పాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీకి సంపూర్ణ మెజారిటీ లభించలేదు. దీంతో ఎక్స్ అఫిషియో సభ్యులు, ఇండిపెండెంట్ అభ్యర్థి కీలకంగా మారారు. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మున్సిపాలిటిలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగేలా చేశాయి. ఇక్కడ 36 మున్సిపల్ వార్డులున్నాయి. పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 19 మంది వార్డు సభ్యుల మద్ధతు అవసరం. 13 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. 11 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. 11 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తా చాటారు. ఒక వార్డులో బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ పాలకవర్గాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారోనని చర్చనీయాంశంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. 16 వార్డులున్న కేసముద్రంలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 9 మంది వార్డు సభ్యుల మద్ధతు అవసరం. అయితే కాంగ్రెస్ 8 వార్డుల్లో గెలుపొందారు. మరో 8 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక్కడ ఏపార్టీ తరఫున పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. మంచిర్యాల జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలను ఖంగు తినిపించాయి. ఇక్కడ 34 మున్సిపల్ వార్డులున్నాయి. 18 మంది వార్డు సభ్యుల బలం ఉండాలి. అయితే 14 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, 14 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఒక వార్డులో బీజేపీ అభ్యర్థి గెలవగా, 5 వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు. ఎవరి మద్ధతుతో ఏ రాజకీయ పార్టీ అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందోనని ఆసక్తికరంగా మారింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. 22 వార్డులున్న క్యాతనపల్లిలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 12 మంది వార్డు సభ్యుల మద్ధతు కావాలి. అయితే 10 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. 5 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తా చాటారు. ఇక్కడ ఇండిపెండెంట్లు కింగ్ మేకర్లు కాబోతున్నారు. దీంతో ఇండిపెండెంట్ల మద్ధతుకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఏ రాజకీయ పార్టీ చక్రంతిప్పుతుందోనని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. ఆసిఫాబాద్ మునిసిపాలిటీ, కాగజ్ నగర్ మునిసిపాలిటీల్లో ఫలితాలు రాజకీయ పార్టీలకు షాకిచ్చాయి. కాగజ్ నగర్ మునిసిపాలిటీలో 30 వార్డులున్నాయి. ఇక్కడ పాలకవర్గం ఏర్పాటు చేయాలంటే 16 మంది వార్డు సభ్యులుండాలి. అయితే పది వార్డుల్లో కాంగ్రెస్ , మరో పదివార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. 5 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు, 5 వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తా చాటారు. 16 మంది సభ్యుల మద్ధతును ఏపార్టీ కూడగడుతుందోనని చర్చసాగుతోంది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులున్నాయి. ఇక్కడ పాలక వర్గాన్ని ఏర్పాటుచేయాలంటే 11 మంది వార్డు సభ్యుల మద్ధతు అవసరం. అయితే 9 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. నాలుగు వార్డుల్లో ఇండిపెండెంట్లు సత్తాచాటారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏ రాజకీయ పార్టీ మద్ధుతు ఇస్తారోనని ఆసక్తిరేకెత్తిస్తోంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో ఎన్నికలఫలితాలు రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగేలా చేశాయి. 30 వార్డులున్న జమ్మికుంట మున్సిపాలిటీలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 16 మంది వార్డు సభ్యులు బలంకావాలి. అయితే ఇక్కడ 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం సాధించారు. 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. నాలుగు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు, మూడు వార్డుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తాచాటారు. జమ్మికుంట మున్సిపాలిటీలో రాజకీయ పార్టీలు మద్ధతు ఎలా కూడగట్టే అవకాశం ఉందోనని ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్ధతుతో చక్రం తిప్పేదెవరోనని చర్చసాగుతోంది. జనగామజిల్లా జనగామ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలను ఖంగుతినిపించాయి. ఏ రాజకీయ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో రాజకీయ సమీకరణలు ఆసక్తిగా మారాయి. 13 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. ఐదు వార్డుల్లో ఇండి పెండెంట్లు పాగావేశారు. ఇక్కడ రాజకీయ సమీకరణలు ఖరీదుగా మారాయి. ఏరాజకీయ పార్టీ చక్రం తిప్పుతుందోనని ఆసక్తికర చర్చసాగుతోంది. జగిత్యాల జిల్లాలో రాయ్ కల్, జగిత్యాల మున్సిపాలిటీల్లో ఫలితాలు రాజకీయ పార్టీలకు తలనొప్పిగా మారాయి. ఏ మున్సిపాలిటీలోనూ స్పష్టమైన మెజారిటీ స్థానాలు లేకపోవడంతో రాజకీయ పార్టీలకు సంకట పరిస్థితి ఎదురైంది. రాయ్ కల్ మున్సిపాలిటీలో 12 వార్డులున్నాయి. ఇక్కడ పాలక వర్గం ఏర్పాటుకు7 మంది సభ్యుల మద్ధతు అవసరం. బీజేపీ అభ్యర్థులు 5 వార్డుల్లో గెలిచారు. మూడు వార్డుల్లో కాంగ్రెస్, మరో మూడువార్డులను బీఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. ఒక వార్డులో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి కీలకంగా మారాడు. సమీకరణలు ఎలామారబోతున్నాయోనని రాజకీయ పార్టీలను కలవరపెడుతున్నాయి. జగిత్యాల మున్సిపాలిటీలో ఫలితాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 50 మున్సిపల్ వార్డులున్న జగిత్యాలలో ఫలితాలు రాజకీయ పార్టీలు ఇబ్బందిపెట్టాయి. ఇక్కడ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలంటే 26 మంది వార్డు సభ్యుల బలం అవసరం. కానీ ఏ రాజకీయ పార్టీకి 26 మంది సభ్యుల బలం లేకుండా పోయింది. 23 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. రెండు వార్డుల్లో ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించారు. 15 స్థానాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు సత్తా చాటారు. జగిత్యాలలో రాజకీయ సమీకరణలు పక్కనబెడితే.. ఇండిపెండెంట్ అభ్యర్థులు మద్ధతు ఖరీదుగా మారింది. ఇండిపెండెంట్ల మద్ధతుతో రాజకీయ ముఖచిత్రంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోబోతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

- తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్
- సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం
- మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి14 వెలుతురు:**
మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

## క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

- దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు
- రాష్ట్రాల జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు
- రాబోయే మూడేళ్లలో అందుబాటులోకి
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14( వెలుతురు):**
క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

# రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామే

- సీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయింపు
- అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీగా అబివృద్ధి
- మీడియాతో చంద్రబాబు వెల్లడి



**అమరావతి, ఫిబ్రవరి14( వెలుతురు):**
రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు. రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు ముఖ్యంగా దానిమ్మ పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.

# బడ్జెట్ అంతా అంకెల గారడీ

- ప్రజలకు ఉపయోగపడేలా లేదు
- ప్రజల ఆసక్తిని నీరుగార్చిన బడ్జెట్
- విమర్శలు గుప్పించిన వైసిపి నేత బొత్స



**అమరావతి, ఫిబ్రవరి14( వెలుతురు):**
2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేదని ఆరోపించారు. బడ్జెట్ కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారని, కానీ 1 నుంచి 8 పేజీల వరకూ ప్రభుత్వం తమను తాము పొగడుకోవడానికే, గత ప్రభుత్వాన్ని విమర్శించ డానికే ఉపయోగించిందని అన్నారు బొత్స? ప్రజలు అభివృద్ధి కోసం అధికారం ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం అభివృద్ధి కంటే పేర్ల ప్రస్తావనలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ పేర్లే పదేపదే ప్రస్తావించారని.. వాళ్ల డబ్బా కొట్టుకున్నారని బొత్స ఆరోపించారు. రైతులకు మద్దతు ధరపై ఎక్కడా స్పష్టత లేదని, సున్నా వడ్డీ రుణాలపై కేటాయింపులు కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ రుణాలు సమయానికి అందించామని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. పనికి ఆహార పథకానికి తగిన కేటాయింపులు లేవని కూడా విమర్శించారు. అప్పుల విషయంలో ప్రభుత్వం గణాంకాలతో గారడీ చేస్తోందని ఆరోపించారు బొత్స.. గత వైసీపీ హయాంలో రూ.3 లక్షల 20 వేల కోట్లు మాత్రమే అప్పులు చేశామని మీరే చెప్పారని, ఇప్పుడు రూ.9 లక్షల కోట్లు చేశారని చెప్పడం అబద్ధమని అన్నారు. ఈ 20 నెలల కాలంలో 20 లక్షల ఐడెంటిటీ కార్డులు ఇచ్చామని చెబుతున్నా, ఒక్క కౌలు రైతుకైనా నష్టపరిహారం అందించారా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ వల్ల సమాజంలోని ఏ వర్గానికీ ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఈ అంశాలన్నింటిపై మండలిలో పోరాడతామని, అధికార పక్షాన్ని నిలదీసి సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు. దేవదేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పినా, ఇప్పుడు అదే విషయంపై అధికార పక్షం డిఫెన్స్‌లో పడిందని బొత్స వ్యాఖ్యానించారు. మొత్తానికి, ఈ బడ్జెట్ అంకెల గారడీతో నిండిపోయిందని, ప్రజలకు ఉపయోగపడే స్పష్టమైన ప్రణాళికలు లేవని బొత్స సత్యనారాయణ విమర్శించారు.

# వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

- దేశ వ్యవసాయ రంగంలో ఎపి వాటా 10 శాతం
- వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధింపు
- పీఎం కిసాన్ పథకం కింద రూ.6,600 కోట్లు
- వ్యవసయా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి14( వెలుతురు):**
2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీా కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయల కు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

# అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య

- కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు



**హైదరాబాద్, ఫిబ్రవరి14( వెలుతురు):**
నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహహ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

# అధికార పార్టీకి గౌరవం.. ప్రతిపక్షాలకు సముచితం

**హైదరాబాద్, ఫిబ్రవరి14( వెలుతురు):**
సరిగ్గా తెలంగాణ రాష్ట్రంలో ఒక ఐదు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో పెత్తనం మొత్తం కేటీఆర్ ది కాబట్టి.. అడ్డగోలుగా నిబంధనలు మొత్తం మార్చేశాడు. తన పార్టీ మాత్రమే గెలిచే విధంగా విధానాలు రూపొందించాడు. సీన్ కట్ చేస్తే సింహ భాగం మున్సిపాలిటీలలో గులాబీ పార్టీ గెలిచింది. ప్రతిపక్ష కాంగ్రెస్ గెలిచిన చోట కూడా బీఆర్ఎస్ ఆర్థిక బలంతో తొక్కి పారేసింది. క్యాంపు రాజకీయాలు స్టార్ట్ చేసింది.. కొంతమంది అభ్యర్థులను ఏకంగా అపహరించింది. ఇదే ప్రజాస్వామ్యం అంటూ కొత్త సూత్రీకరణకు దిగింది. ఇప్పుడు రేవంత్ పరిపాలన లోకి వద్దాం. ఇదేదో రేవంత్ గురించి భజన చేసే కార్యక్రమం కాదు. ఆయన పరిపాలనకు చిడతలు వాయించే వ్యవహారం అంతకంటే కాదు. బాధ్యత గల మీడియా సంస్థగా మా దృష్టికి వచ్చిన అంశాలను మా వీక్షకులకు అందించడం కోసమే ఈ కథనం పబ్లిష్ చేస్తున్నాం. తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చాలా తేడా ఉంటుంది. తెలంగాణలో సామాజికంగా.. రాజకీయంగా.. ఇతర వ్యవహారాలలో ప్రజలలో చైతన్యం విపరీతంగా ఉంటుంది. నచ్చిన వాళ్లను తెలంగాణ ప్రజలు నెత్తి మీద పెట్టుకుంటారు. అదే నచ్చని వాళ్ళని అయితే నేలకేసి కొడతారు. ఇందులో ఈ పార్టీ.. ఆ పార్టీ అని తేడా లేదు. అన్నిటికీ ఒకే విధమైన ట్రీట్మెంట్ ఇస్తారు తెలంగాణ ప్రజలు. సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం ఏకపక్షంగా మున్సిపల్ ఫలితాలను సాధించిన గులాబీ పార్టీ.. ఈసారి జరిగిన ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను సాధించింది. కానీ ఇక్కడే కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీకి అసలు సిసలైన ప్రజాస్వామ్య విలువలను బోధించింది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దర్పాన్ని పెద్దగా వినియోగించలేదు. గులాబీ పార్టీ మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించలేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వయంగా మీకు మంచి చేసే వాడిని ఎన్నుకోవాలని సూచించారు. మీకు కష్టాలు వస్తే ఆదుకునే వ్యక్తికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఆ సూత్రాన్నే తెలంగాణ ప్రజలు ఆచరించారు. అందువల్లే అధికార పార్టీకి గొప్పగా చెప్పుకునే స్థానాలు వచ్చాయి. ప్రతిపక్షాలకు గౌరవప్రదమైన స్థానాలు లభించాయి. ఎవరిని కూడా తక్కువ చూపు చూడలేదు తెలంగాణ ఓటర్లు. బిజెపికి బలం ఇచ్చారు. గులాబీ పార్టీకి పునర్జన్మ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీకి అండదండగా నిలిచారు. ఆమధ్య మహా రాష్ట్ర లో స్థానిక





సంస్థలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించింది. దాదాపు క్లీన్ స్వీప్ చేసేసింది. ఈ విజయాన్ని అక్కడి అధికార పార్టీ గొప్పగా చెప్పుకుంది. ఇక కేరళ రాష్ట్రంలో కూడా జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి షాక్ తగిలింది. చాలావరకు స్థానాలలో అక్కడి ప్రతిపక్షం విజయం సాధించింది. కొన్ని ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు సత్తా చూపించారు. ఈ రెండు ఉదాహరణలు చాలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో చెప్పడానికి. ప్రజలు అయితేనేమో అధికార పక్షానికి లేకుంటేనేమో ప్రతిపక్షానికి ఓట్లు వేస్తున్నారు. తమ ఆగ్రహాన్ని ఏకపక్షమైన తీర్పుగా బ్యాలెట్ బాక్స్ లో వేస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రజలు ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కోరుకుంటున్నారు. దీనికి ప్రభుత్వం కూడా తోడు కావడంతో పరిస్థితి చాలా వరకు ఆశాజనకంగా కనిపిస్తోంది. ఉదాహరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షమైన ఫలితాలు రాలేదు. అలాగని భారత రాష్ట్ర సమితి దారుణంగా ఓడిపోలేదు. చివరికి భారతీయ జనతా పార్టీ కూడా ఇక్కడ సత్తా చూపించ గలిగింది. కేవలం ఉమ్మడి పాలమూరు జిల్లా మాత్రమే కాదు.. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా కూడా పరిస్థితి ఇలానే ఉంది. ఏ జిల్లాలో కూడా ఏకపక్షమైన ఫలితాలు అధికార పార్టీకి రాలేదు. అలాగని ప్రతిపక్షానికి ప్రజలు గంప గుత్తగా జై కొట్టలేదు. అధికార పక్షాన్ని గౌరవించారు. ప్రతిపక్షాన్ని భుజం తట్టి నిలబెట్టారు. ఎక్కడ కూడా ఏకపక్షమైన ఫలితాన్ని ఓటర్లు అందించలేదు. అలాగని ప్రతిపక్షాలను చిన్నచూపు చూడలేదు? తెలంగాణ రాష్ట్రంలో సామాజిక చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ప్రజలు ఎవరిని కూడా భుజాల మీదకి ఎత్తుకొని మోయలేరు. అలాగని కింద కూడా పడేయలేరు. సాధ్యమైనంత వరకు సముచితమైన స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. అనేక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు దీనిని నిరూపించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా బలంగా చాటారు. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా అక్షరాస్యత ఉంటుంది. మహారాష్ట్రలో ప్రజలకు ఆర్థిక స్థిరత్వం ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ రెండు రాష్ట్రాల ప్రజలను మించి తెలంగాణ ప్రజలు వ్యవహరించారు. తమకు తామే సాటి అని నిరూపించుకున్నారు. ఫలితంగా తెలంగాణ అంటేనే విభిన్న తత్వమని మరోసారి నిరూపించారు. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి భారీగా మెజారిటీ ఇవ్వలేదు. అలాగని గులాబీ పార్టీని తక్కువ చూపు చూడలేదు. ప్రతిపక్షాన్ని గౌరవంగా ఉంచుకుంటూనే.. మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. తెలంగాణ ప్రభుత్వం.. తెలంగాణ ప్రజలు వ్యవహరించిన తీరు వల్ల ప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లింది. "ఈసారి ఎన్నికలు బాగా జరిగాయి. చాలా స్థానాలలో హంగ్ ఏర్పడింది. ఈ ప్రకారం ఎన్నికల ప్రక్రియ ఎంత గొప్పగా జరిగిందో అర్థం చేసుకోవచ్చని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు..

# ఖమ్మం... గుమ్మంలో టీడీపీ లెక్క

**ఖమ్మం, ఫిబ్రవరి14( వెలుతురు):**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. స్థానికంగా బలం ఉన్నచోట సొంతంగానే ఆ పార్టీ నేతలు బరిలో దిగారు. అనూహ్యంగా ఖమ్మం జిల్లా మధిరలో టిడిపి అభ్యర్థి విజయం సాధించడం విశేషం. అయితే స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అక్కడ టిడిపి అభ్యర్థికి ప్రజలు పట్టం కట్టారు. అది డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గం. అటువంటి చోట టిడిపి అభ్యర్థి గెలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కానీ అక్కడ కాంగ్రెస్ మద్దతుతో టిడిపి గెలుపొందిందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. వాస్తవానికి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి అధికారికంగా పోటీ చేయలేదు. ఫలితాల ప్రకటనలో మాత్రం టిడిపి అభ్యర్థి విజయం సాధించారని తెలియడం తో ఉత్కంఠ నెలకొంది. ఖమ్మం జిల్లాలో టిడిపి హవా ఇంకా కొనసాగుతోందని స్పష్టమైంది. వాస్తవానికి తెలంగాణలో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఖమ్మం జిల్లాలోనే టిడిపికి బలం ఉండేది. 2014లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు చోట్ల టిడిపి విజయం సాధించింది. అప్పట్లో మెజారిటీ స్థానాలు గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఖమ్మం జిల్లాలోనే వచ్చాయి..ఖమ్మం జిల్లాలో 2014 ఎన్నికల్లో సైతం మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ 2018 ఎన్నికలకు వచ్చేసరికి మాత్రం సీన్ మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అసలు పోటీ చేయలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చంద్రబాబు ఎన్నో రకాల ప్రయత్నాలు చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ కు నాయకత్వ బాధ్యతలు కట్టబెట్టారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి శంఖం పూరించేందుకు ఖమ్మం జిల్లాను ఎంచుకున్నారు. ఆ జిల్లాలో తెలుగుదేశం పార్టీ భారీ సమావేశం కూడా నిర్వహించింది. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీలో చంద్రబాబు అరెస్టయ్యారు. ఆ సమయంలో ఎన్నికలకు వెళ్లడం అంటే సాహసంతో కూడిన పని. అందుకే చంద్రబాబు ఆ ఎన్నికలను బహిష్కరించారు. 2024 లో ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీ యాక్టివ్ అవుతుందని అంతా భావించారు. కానీ ఎందుకో చంద్రబాబు పెద్దగా ఆసక్తి చూపలేదు. టిడిపి తెలంగాణ అధ్యక్ష పదవి కూడా భర్తీ చేయలేదు. అయితే దీని వెనుక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ తెలంగాణ సెంటిమెంట్ పోయి.. కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పుంజుకోవాలని.. గులాబీ పార్టీ బలహీన పడిన తర్వాతే టిడిపిని యాక్టివ్ చేస్తారని ఒక విశ్లేషణ ఉంది. అయితే మున్సిపల్ ఎన్నికల్లో కనీసం అధికారికంగా పోటీ చేయలేదు టిడిపి. కానీ ఖమ్మం జిల్లా మధిరలో మాత్రం ఒక వార్డు స్థానాన్ని కైవసం చేసుకుంది. ఖమ్మం జిల్లాలో టిడిపి సంస్థగతంగా బలంగా ఉండడానికి కారణం అక్కడ కమ్మ సామాజిక వర్గ ప్రాబల్యం అధికం. మొన్నటి ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు దారుగా నిలిచింది. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో సైతం ఓ 15 సీట్లలో టిడిపి విజయం సాధించింది. ఇప్పుడు అధికారికంగా పోటీలో లేకుండానే మధిరలో టిడిపి అభ్యర్థి గెలవడం విశేషం.

# మసాజ్ ముసుగులో వ్యభిచారం

**హైదరాబాద్ ఫిబ్రవరి14( వెలుతురు):**
మసాజ్ సెంటర్ ముసుగులో సాగుతున్న వ్యభిచార ముఠా గుట్టును కేపి.హెచ్ బి పోలీసులు రట్టు చేశారు. స్థానిక అసాన వెల్ నెస్ స్పా సెంటర్పై అకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 మంది యువతులను రక్షించడంతో పాటు, నిర్వాహకులు, విటులు కలిపి మొత్తం 30 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసాన వెల్ నెస్ స్పాలో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. మగవారికి



ఆడవారితో క్రాస్ మసాజ్ చేస్తామంటూ యువతులను రప్పించి, వారి ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. మసాజ్ సెంటర్ లోపల ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు దాడుల్లో వెల్లడైంది.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷–లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






# లోకేశ్ కనగరాజ్ హీరోగా డిసి

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.




# ఏప్రిల్ 1న మ పెళ్లి నిజమే

## ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.



# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.




# విశ్వక్ సేన్ 'ఫంకీ'కి డీసెంట్ స్టార్ట్.. వాలెంటైన్స్ వీక్ ఎఫెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా, 'జాతిరత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ ఫంకీ బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు చేసింది. ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వాలెంటైన్స్ వీక్ కావడంతో ముఖ్యంగా యూత్ ఆడియన్స్ థియేటర్లకు ఆకర్షితులవుతున్నట్టు కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నైజాం ఏరియాలో సుమారు రూ. 1.25 కోట్లు గ్రాస్ వచ్చినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 1 కోటి వరకు వసూళ్లు నమోదయ్యాయి. ఇక ఇతర రాష్ట్రాలు, ఓవర్సీస్ కలుపుకుని మరో రూ. 25 లక్షల వరకు గ్రాస్ వచ్చినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. అనుదీప్ కేవీ స్టైల్ కామెడీ టైమింగ్, విశ్వక్ సేన్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సుమారు రూ. 15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే వచ్చే రోజుల్లో నిలకడైన కలెక్షన్లు అత్యవసరం. అయితే నేడు వాలెంటైన్స్ డే, రేపు ఆదివారం సెలవు దినం కావడంతో వీకెండ్‌లో వసూళు ్ల పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యంగ్ ఆడియన్స్ నుండి మంచి టాక్ రావడం కూడా సినిమాకు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా కయాదు లోహర్ నటించగా, సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించారు. ఇప్పటికే పాటలు సోషల్ మీడియాలో చార్ట్‌బస్టర్లుగా మారి సినిమాకు మంచి బజ్ తీసుకొచ్చాయి. మొత్తానికి కామెడీ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికగా వచ్చిన 'ఫంకీ'కి మొదటి రోజు డీసెంట్ స్టార్ట్ లభించడం చిత్రబృందానికి ఊరటనిచ్చింది. వీకెండ్ కలెక్షన్లు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.



# పార్టీ మారిన పలువురికి తప్పని ఓటమి

**- ఓటుతో ప్రజలు దూరం పెట్టిన వైనం**

**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):** పదవుల కోసం ఇష్టారీతిన పార్టీలు మారిన నేతలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్ధిచెప్పారు. పలు జిల్లాల్లో పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, అసవరాలు తీరగానే అవతలి పార్టీలకు వెళ్లిన పలువురికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వేంరెడ్డి రాజు గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలిచారు. దాంతో అతడికి బీఆర్ఎస్ పార్టీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పార్టీలో మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించిన అతను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన భార్య వేంరెడ్డి సంధ్యను కౌన్సిలర్‌గా బరిలో దించారు. 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆమెను ఏకంగా 374 ఓట్ల తేడాతో ఓడించి రాజుకు దిమ్మతిరిగేలా చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన గాడిపల్లి భాస్కర్‌ను ఛైర్మన్ పదవి కూడా వరించింది. 2014 నుంచి 2020 వరకు



ఏకంగా ఆరేళ్లు మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించాడు. అవసరం తీరిన తర్వాత బీఆర్ఎస్‌ను వదిలేసి బీజేపీలో చేరాడు. ఈ ఎన్నికల్లో ఆయన భార్య గాడిపల్లి కళ్యాణిని బీజేపీ అభ్యర్థిగా బరిలో దించాడు. కానీ ఓటర్లు కళ్లుబైర్లు కమ్మేలా షాకిచ్చారు. ఏకంగా 529 ఓట్ల తేడాతో ఓడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత ఆమెపై ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రచారం చేసినా బీజేపీ అభ్యర్థికి ప్రయోజనం దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఛైర్మన్ పదవి అనుభవించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయిన వ్యక్తికి ఓటర్లు బుద్ధిచెప్పారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీలో మల్లెల రాజశ్రీ బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ తర్వాత ఛైర్‌పర్సన్ పదవి దక్కింది. బీఆర్ఎస్‌లో పదవి అనుభవించిన మల్లెల రాజశ్రీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయ్యారు. ఈ ఎన్నికల్లో కూడా భీంగల్ మున్సిపాలిటీలోని 9వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఓటర్లు ఆమెకు షాకిచ్చారు. ఆమెపై బీఆర్ఎస్ అభ్యర్థి రవి నీలం 75 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

**- నైతిక విజయం తమదే అన్న వేముల**



**నిజామాబాద్, ఫిబ్రవరి14( వెలుతురు):** మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్వినయోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.

## చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**- కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత**



**నిజామాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):** టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్?ఎస్? ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుంద మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం కానున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

**- కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు**

**- మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్**



**సిద్దిపేట,ఫిబ్రవరి14( వెలుతురు):** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్‌లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

## సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

**- సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని**



**హైదరాబాద్,ఫిబ్రవరి14( వెలుతురు):** సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అభివృద్ధి జరిగితే ఆదాయం పెరగాలి

**- ఆదాయం పడిపోవడం దేనికి చిహ్నాహం**

**- బడ్జెట్ ప్రజాసంక్షేమానికి తోడ్పడేలా లేదు**

**- సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శలు**



**విజయవాడ,ఫిబ్రవరి14( వెలుతురు):** 2026-27 రాష్ట్ర బడ్జెట్‌పై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. తీవ్ర విమర్శలు గుప్పించారు ఈబడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయానికి తోడ్పడేలా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పిన 'వికసిత ఆంధ్రప్రదేశ్' నినాదం మాటల్లో గొప్పగా ఉన్నప్పటికీ, అమలులో శూన్యంగా ఉందని విమర్శించారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ఆదాయం క్రమంగా పడిపోతుందని, అభివృద్ధి జరిగితే ఆదాయం పెరగాలని అన్నారు. రాష్ట్ర స్వంత పన్ను ఆదాయం



తగ్గడం ప్రజల ఆదాయాలు పడిపోతున్న సంకేతమని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, జీఎస్టీ పన్నుల వాటా తగ్గిందని తెలిపారు. బ్జడెట్‌లో 98 వేల కోట్లు పెట్టుబడి వ్యయం చూపించగా, అందులో 76 వేల కోట్లు మార్కెట్ అప్పులేనని విమర్శించారు. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 36? అప్పులేనని, బ్జడెట్‌లో 18 శాతవడ్డీలకే వెళ్తోందని అన్నారు. ఈ భారం మొత్తం ప్రజలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు వి. శ్రీనివాసరావు.. ఇక, వ్యవసాయ రంగానికి కేవలం 4శాతం మాత్రమే కేటాయించడం రైతులకు అన్యాయం అని అన్నారు. ధరల స్థిరీకరణకు 3 వేల కోట్లు అవసరం కాగా, కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. పంటల బీమాను రైతులకు ఉపయోగకరంగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. వెలిగొండ, హంద్రీనీవా, వంశధార వంటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని, ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయో స్పష్టత లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి శాతంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి కేటాయింపులు 10.8 శాతం నుంచి 10.5 శాతానికి తగ్గాయని, ఇప్పటికే 1700 పాఠశాలలు మూసివేశారని విమర్శించారు శ్రీనివాసరావు. సంక్షేమ రంగానికి కూడా కేటాయింపులు తగ్గాయని అన్నారు. మొత్తం మీద ఈ బ్జడెట్ తిరోగమన దిశలో ఉందని, ప్రజలపై అదనపు భారం మోపే ప్రమాదం ఉందని వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే కీలక రంగాల్లో కోతలు విధించడం నిరాశ కలిగిస్తోందని వ్యాఖ్యానించారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు..

## బడ్జెట్ ప్రతులకు దుర్గమ్మ సన్నిధిలో పూజలు



**అమరావతి,ఫిబ్రవరి14( వెలుతురు):** ఏపీ అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిం. ఈ సందర్భంగా అంతకుముందు విజయవాడ కనక దుర్గమ్మ సన్నిధిలో బడ్జెట్ ప్రతులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు. వీటికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. బడ్జెట్ ప్రతులపై దైవానుగ్రహం ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికీ ఈ పద్దు ద్వారా మేలు జరగాలని కోరుతూ.. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూశ్ కుమార్, కార్యదర్శులు వినయ్ చంద్, రోనాల్డ్ రాస్, జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, డిప్యూటీ సెక్రటరీ సూరజ్ గనోర్ తదితరులు దుర్గ గుడిలో పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నివాసానికి వెళ్లిన అధికారులు.. బడ్జెట్ప్రతులను మంత్రికి అందజేశారు. ఆ ప్రతులను దేవుడి ముందు పెట్టి పూజలు నిర్వహించారు పయ్యావుల. ఆ తర్వాత బ్జడెట్ ప్రతులతో వెంకటపాలెంలోని టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకున్న మంత్రి.. అక్కడ మరోసారి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. అక్కడి నుంచి సచివాలయానికి బయలుదేరారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మరోసారి పూజలు చేసిన అనంతరం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో జరగనున్న కేబినెట్ సమావేశానికి పద్దు ప్రతులతో హాజరయ్యారు.




నమస్తే,

ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షకు మద్దతు తెలపండి.

రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు పూనుకుంది. దీనికి మీరు హాజరై మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...
యం.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు
బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com